కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
సోమవారం 31, జులై 2023 | 16 పేజీలు




## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



16వ పేజీలో...

# అయ్యో పాపం రైతన్న

**పొంగి పొర్లిన వాగులు, చెరువులు, కుంటలు**
**అధిక వరదతో కొట్టుకుపోయిన వరినారు**
**నీటి మునిగిన వరి పొలాలు**
**పొలాల్లో మేట పెట్టిన ఇసుక దిబ్బలు**
**మళ్లీ వరి పొలాలు సాగు చేద్దామంటే వరి నారు లేని వైనం**
**వరద మట్టిలో మునిగిపోయిన కూరగాయల తోటలు**
**మొక్కజోన్న, పత్తి, పసుపు పంటలకు తీవ్ర నష్టం**
**తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**
**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఎన్నో అశలు పెట్టుకొని రైతాంగం వ్యవసాయంలో చేసి నాలుగు పైసలు సంపాదించుకొందామంటే వాతావరణం అనుకూలించక, అతివృష్టి, అనావృష్టితో మొదట నష్టపోయేది రైతాంగమేనని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో గత 9 రోజులు వర్షాలు కురువడంతో వాగులు, చెరువులు, కాలువలు పొంగి పొర్లడంతో పెట్టుబడి పెట్టిన వరి, ఆరుతడి పంటల రైతులు, కూరగాయల పండించే రైతులు తీవ్రంగా నష్టపోగా ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. గతంలో ఎన్నడు ఇంత పెద్ద మొత్తంలో వర్షం కురువలేదని ఇంతటి వరదలు ఎన్నడు రాలేదని పలువురు పేర్కొంటున్నారు. కాగా జూలై 17 నుండి 9 రోజులు రాత్రి పగలు ముసురు కురువగా, ఈ నెల 26, 27 తేదీలలో భారీ వర్షం కురువడంతో రాత్రంతా కురిసిన వర్షానికి ఎరులైపారిన వరదకు చెరువులు, కుంటలు, తెగిపోయి కాలువలు, వాగులు పొంగి పొర్లినాయి. దీంతో రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయి వరద కాలువల వెంట పొలాలలోకి వచ్చి ఇసుక మేటలు పెట్టినాయి.

2 లో..



### ఆన్‌లైన్‌లో తక్కువ ధరలకే వస్తువులంటూ

# భారీ మోసం

**మన తెలంగాణ ఫుడ్స్ అండ్ ఎలక్ట్రానిక్ పేరిట మల్టీలెవల్ బిజినెస్**
**నకిలీ కంపనీ పేరుతో కోట్లాది రూపాయలు కొల్లగొట్టాడు**
**తెలంగాణ వ్యాప్తంగా 19 కేసుల నమోదు**
**సిరిసిల్లలో అంతరాష్ట్ర ఘరానా మోసగాడి అరెస్ట్**
**వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

2 లో..

**సిరిసిల్ల బ్యూరో, జూలై 30, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో కంటే తక్కువ ధరలకే వస్తువులను ఇప్పిస్తానని పెద్ద మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా నమ్మించి కోట్లాది రూపాయలు కాజేశాడు ఓ కేటుగాడు. తక్కువ ధరలకే వస్తువులని నమ్మిన భాదితుడు డబ్బులు ఇచ్చి మోసపోవడంతో ఈ వ్యవహారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగులోకి వచ్చింది. ఇలాంటి మోసాలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్న నేరాలు మాత్రం తగ్గడం లేదు. తక్కువ ధరలకే వస్తువులని నమ్మి మోసపోయిన బాధితుడు ఫిర్యాదు చేయడంతో ఘరానా మోసం బట్టబయలైంది.

### ఉపాధ్యాయుల ఆకాంక్షలను

## సిఎం దృష్టికి తీసుకెళ్తా

**మంత్రి గంగుల కమలాకర్**



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నప్పుడే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట సాధ్యపడుతుందని, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం కావాలని అడగడం న్యాయమైనదేనని సోమవారం కేబినెట్‌లో చర్చ జరిగేలా సిఎం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## నత్త నడకన సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు

**ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాల ప్రజలు**
**తాత్కాలిక రోడ్డు మరమ్మత్తు చేయాలి**

**కొడిమ్యాల, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి నాచుపల్లి మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అప్పటి వరకు కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తాకిడికి తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడం జరిగింది.



8 లో..

# అయ్యో పాపం రైతన్న

మొదటి పేజీ తరువాయి..

నారు మొత్తం వరదకు కొట్టుకొని పోయింది. దీంతో రైతులు లబోదిబో అంటున్నారు. కొందరు రైతులు మళ్లీ వరి పోలం చెద్దామంటే వరి నారు లేదని మళ్లి నారు పోస్తే కాలం లేటు అయితదని రైతులు ఏమి తోచక దిగాలుగా ఉన్నారు. అప్పులు చేసి పంటలకు పెట్టు బడిపెట్టి దుక్కులు దున్నినామని,ఎరువులు పోసినామని, ట్రాక్టర్లు పోలాలు దమ్ము చేసి నారు పెట్టిన పోలాలు, వరి నారు పెట్టవలసిన పో లాలు నారు వరదకు కొట్టుక పోగా పోలాలలో ఇసుక దిమ్మెలు పెట్టడంతో ఏమి చేయాలో తెలియడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ మోటర్లు అనేకం వరద ఎక్కువ రావడంతో బావులు నిండడంతో నీటిలో మునిగి పోయినాయి. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలు ఏర్పాటు చేసినారు.కాగా జగిత్యాల జిల్లా లో రైతులు వరి పంట ఎక్కువగా సాగు చేస్తుంటారు.ఈ వర్షాకాల సీజన్ మొదలైనా నాటి నుండి జూన్ మాసంలో ఒక్క సారైన వర్షం పడ లేదు. ఈ నేపథ్యంలో రైతులు మొదట పత్తి మొక్కజోన్న పసుపు పంటలు వేయగా వర్షాలు కురువక పోవడంతో విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో రైతులు మళ్లి విత్తనాలు వేసినారు. ఈ అధిక వర్షంతో మొలకెత్తిన విత్తనాలు పత్తి,మిరప,మొక్కజోన్న, పంటలలో వర్షపు నీరు నిలిచి మొలకెత్తిన మొక్కలు జాలువారి, పోతున్నాయి. నీటి నిలువతో పంట మొక్కలు మురి పోతున్నాయి. అంతేకాకుండా కూరగాయలు తీగజాతి అయిన బీర,సోర, కాకర తో పాటు ఆకు కురలు నీరు నిలిచి తోటలు నీటిలో మునిగి పోతున్నాయి. అంతేకాకుండా జిల్లాలో వరి పంట ఎక్కువగా సాగు చేయగా ఇప్పటికి 60 నుండి 70 శాతం వరకు వరి నారు రైతులు వేసినారు. వర్షాల కంటే ముందుగా వరి నారు పెట్టిన రైతుల పంట పోలాలలో అధిక వర్షాలతో నీరు నిలువడం వరదలకు వరి నారు కొట్టుక పోవడం పోలాలు గండ్లు పడడంతో పోలంలో నీరు ఎక్కువగా ఉండడంతో నారు మురిగి పోవడంతో పాటు రోగాలు వచ్చే పరిస్థితి ఉన్నది.వ్యవసాయ బావిలలో నీరులేని కొందరు రైతులు నారు ఆలస్యంగా పోయడంతో పోలాలు నారు పెట్టడం ఆలస్యం అయింది. ఇంతలోనే అధిక వర్షాలతో వరద ముంపుకు గురి కావడం పోలాలలో ఇసుక దిబ్బలు పెట్టడం, పెట్టిన పొలాలు కొట్టుకు పోవడం, వరి నారు కొట్టుక పోవడం, మొక్కజోన్న, పసుపు, పత్తి, కూరగాయలు తోటలు నీట మునిగి పోవడంతో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి వరద భీభత్సానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

**వరి పంట రైతులకు తీవ్ర నష్టం**
**ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి**
**నేరెళ్ల భూమారెడ్డి,అధ్యక్షులు రైతు ఐక్యవేదిక జగిత్యాల జిల్లా**



మొన్న 11 రోజులుగా కొట్టిన వర్షం,వరద మునుపెన్నడు చూడలేదని,అకాస్మాతుగా వచ్చిన వరద చెరువులు,కుంటలు తెగి,వాగు కాల్వల గుండా లోతట్టు ప్రాంతాలకు వచ్చి,కాల్వ,వాగు వెంట ఉన్న వరిపొలాలోకి వచ్చి వరినారు కొట్టుకపోయిందని,దున్ని పొలం పెట్టడానికి సిద్దంగా ఉన్న పొలాల్లో వరద కారణంతో ఇసుక దిబ్బలు పెట్టాయని,దీంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు.పొలాలకు గండ్లు పడి,వరద తాకిడికి పొలం వొడ్లతో పాటు వ్యవసాయ బావిలోకి నీరుతో విద్యుత్ మోటర్లు మునిగిపోయినాయని, ప్రభుత్వం ఈ వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

**మొక్కజొన్న,పసుపు పంటలకు తీవ్ర నష్టం**
**అల్లూరి మహేంధర్‌రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మెట్‌పల్లి**



అధిక వర్షాల కారణంగా వరదనీరు,వ్యవసాయ భూమిలోకి వచ్చి మొక్కజొన్న,పసుపు మొక్కలు నీటిలో మునిగిపోయాయని,నీరు నిల్వడంతో మొక్కల పెరుగదల ఆగిపోయిందని,పసుపు కుళ్లురోగం వచ్చే అవకాశాలు ఉన్నాయని, మొక్కజోన్న జాలువారి పోతున్నాయని,అలాగే వరి పొలాలలో ఇసుక మేటలు పెట్టాయని,లోతట్టు ప్రాంత రైతులు తీవ్ర నష్టపోయారని వెంటనే అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను వ్యవసాయ అధికారులచే సర్వే చేయించి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు.

**వాతావరణ శాఖ సమాచారంలో లోపం - తీవ్రంగా నష్టపోయిన రైతులు**
**వేముల విక్రమ్‌రెడ్డి,రైతు నాయకులు**



అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని,వాతావరణ శాఖ అధికారులు చెప్పకపోవడంతోనే రైతాంగం తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం గత మాదిరిగా కాకుండా వెంటనే వ్యవసాయ అధికారులచే వర్షాలతో నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం అందజేస్తే ఇతర రైతులకు మనోధైర్యంగా ఉంటుందని,ఇతరులు వ్యవసాయం చేసుకోవడానికి ధైర్యంతో ముందుకు వస్తారని ప్రభుత్వం రైతాంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలన్నారు.

## ఆన్‌లైన్‌లో తక్కువ ధరలకే

# వస్తువులంటూ భారీ మోసం

మొదటి పేజీ తరువాయి...



ఈ సంఘటనకు సంబందించిన వివరాలను ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ వెల్లడించారు. మన తెలంగాణ ఫుడ్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రొడక్ట్స్ పేరిట మల్టీ లెవల్ బిజినెస్ చేస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వ్యాపారం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర మోసగాడిని అరెస్ట్ చేసి అతని బ్యాంక్ ఖాతాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్‌కు చెందిన కట్టుకోజుల రమేష్ అలియాస్ రమేష్‌చారి (37)ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ ఏడాది రమేష్ చారిపై 11 కేసులు, 2018లో కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల్లో 8 కేసుల్లో ఆన్‌లైన్ ప్లాట్‌పారం వేదికగా చేసుకుని తక్కువ దరలకే ఎలక్ట్రానిక్ వస్తువులు, గోల్డ్ ఇప్పిస్తానంటూ చేసిన మోసాలలో నిందితుడుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో రమేష్‌చారిపై పిడి యాక్ట్ కూడ నమోదు చేశారని తెలిపారు. రమేష్ చారి ప్రైవేటు టీచర్‌గా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో పని చేసేవాడని, ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ వర్క్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని దీని ద్వారా వచ్చే డబ్బులు సరిపోక సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్‌లో ఆయా వస్తువులను ఆఫర్‌లో పెట్టినపుడు తక్కువ దరకు కొనుగోలు చేసి తన పేస్‌బుక్, వివిద సోషల్ మీడియాలో అతి తక్కువ దరకు పోస్ట్ పెట్టేవాడని తెలిపారు. ఇవి చూసిన చాల మంది ఫోన్‌లు చేసి వస్తువులను డెలివరీ చేస్తూ వారి నుంచి డెలివరీ డబ్బులను మాత్రమే తీసుకునే వాడని ఎస్పీ వివరించారు. ఇలా డబ్బులు రావడం చూసి తానే ఒక మార్కెటింగ్ వెబ్‌సైట్ ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడ్డాడని తెలిపారు. తన పేస్‌బుక్ ఐడిని చూసి చాల మంది తనకు పోన్లు చేసి పూర్తి వివరాలు చెప్పడంతో కొద్ది సమయం తీసుకుని అతనికి ఉన్న బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేసి ప్రొడక్ట్ ఆర్డర్ చేసేవారని తెలిపారు. ఈ వ్యాపారం సుమారుగా గత 14 నెలలుగా చేస్తూ చాల మంది నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను కాజేశారని తెలిపారు. కొద్ది మందికి మాత్రమే వస్తువులను డెలివరీ చేసేవాడని మిగత వారికి మాయమాటలు చెప్పేవాడని పెర్కొన్నారు. తాను గోల్డ్‌స్మిత్ అని తన వద్ద గోల్డ్ స్మిత్ కార్డు ఉందని దీని ద్వారా తక్కువ దరకు బంగారం కొనిస్తానంటూ ప్రజలను రమేష్‌చారి నమ్మించి డబ్బులు తీసుకుని సగం డబ్బుల వరకు బంగారం కొనిచ్చి మిగతా డబ్బులతో ఎంజాయ్ చేసేవాడని తెలిపారు. ఈ మోసాల కోసం హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో మన తెలంగాణ ఫుడ్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రొడక్ట్స్ పేరిట ఆఫీస్ నెలకొల్పి రిజిస్ట్రేషన్ కూడ చేయించుకున్నాడని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆదర్శ్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో సిఐ సాదన్ కుమార్, సైబర్ క్రైం ఆర్ఎస్ఐ జునైద్‌లతో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టమన్నారు. కొద్ది రోజుల తరువాత తన వద్ద డబ్బులు అన్ని అయిపోవడంతో తిరిగి ఎవరినైనా మోసం చేయాలనే ఉద్దేశ్యంతో ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన ఆదర్శ్ గౌడ్ వద్దకు రాగా ఆధునిక సాంకేతికత ఆదారంగా శనివారం సాయంత్రం రమేష్‌చారిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. తమ దర్యాప్తులో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు తేలిందన్నారు. రమేష్ చారికి సంబందించిన నాలుగు బ్యాంక్ ఖాతాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల, మల్టీ లెవల్ బిజినెస్ చేసే వారికి దూరంగా ఉండాలని మీడియాలో వచ్చే ఉద్యోగ ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ కోరారు. రమేష్ వారి చేతిలో మోసపోయిన వారి వివరాలను పోలీసులు వెల్లడించారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ సాదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆకాంక్షలను సిఎం దృష్టికి తీసుకెళ్తా





మొదటి పేజీ తరువాయి...

2003లో నోటిఫికేషన్ విడుదలై 2004వ సంవత్సరం తర్వాత నియామకం అయిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 57/5 మెమో ప్రకారం పాత పెన్షన్ పరిధిలోకి తీసుకు రావాలని కోరుతూ కొత్తపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల అంశం సోమవారం జరిగే కేబినెట్ సమావేశంలో చర్చకు రావాలని కోరుకుంటున్నాని అన్నారు. ఉపాధ్యాయులు ఆకాంక్షలు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కేకేపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదు

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ కమిషన్ల పరిపాలన చేసే మీరా కేకేను విమర్శించేది అని మండిపడ్డారు. కేకే మహేందర్ వలస పక్షి అయితే, మంత్రి కేటీఆర్ ఏ పక్షి అవుతాడో మీరే ఊహించుకోవాలని ఎద్దేవా చేశారు. దోపిడే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న మీరు కేకేను విమర్శించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. 4 సంవత్సరాలుగా చిన్నపాటి వర్షానికే సిరిసిల్లలో కాలనీలు మునుగుతున్నాయంటే మీ పరిపాలన వైభవం కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రోడ్లు, పది చెట్లు ఉంటేనే అభివృద్ధియా అని అన్నారు. నాలాలు కబ్జా చేసి నీటికి అడ్డుకట్ట వేసి సిరిసిల్ల ప్రజల కష్టాలకు బాధితులు మీరు కాదా అని సూటిగా ప్రశ్నించారు. రాజకీయాల మీద అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. వరద బాధితులను పరామర్శించి వారికి భరోసా కల్పిస్తే మీకెందుకు నొప్పి అని అన్నారు. మీరు చేసిన తప్పులను తప్పుదోవ పట్టించడానికే అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మరోసారి కేకేపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, నేరెళ్ల నరసింహం, మునిగల రాజు, మక్క శేఖర్, గుగ్గిల శ్రీకాంత్, ఎగుర్ల ప్రశాంత్, భరత్, పర్శరాములు, వాసు, బాలు, బాలసాని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో వరద ప్రభావంతో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదివారం పర్యటించి పరిశీలించారు. మామిడిపల్లి–నిజామాబాద్ వెళ్లే రహదారిలో మూలవాగుపై ధ్వంసమైన లోలెవెల్ వంతెనను పరిశీలించారు. పంటలు దెబ్బతిన్న రైతులను ధైర్యంగా ఉండాలని, నష్టపోయిన వివరాలను ప్రభుత్వం, మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లి అండగా నిలుస్తామన్నారు. ఆయన వెంట వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు ఉన్నారు.



# హాస్టల్ వసతి కల్పించడంలో నాయకుల విఫలం

### మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేజీ టు పీజీ ఏర్పాటుతో పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ వసతి కల్పించడంలో ప్రాంత నాయకులు విఫలమయ్యారని మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు హమీద్ ఆరోపించారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయంలో మండలంలో జరిగిన అభివృద్ధి తప్ప, 15 ఏళ్లుగా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా మంత్రిగా కెటిఆర్ మండలానికి ఒరుగపెట్టింది ఏమిలేదని విమర్శించారు. పెద్దమ్మ నుండి లింగన్నపేట వరకు ఆర్అండ్‌బి రోడ్డు, మండల కేంద్రంలో జూనియర్,డిగ్రి కళాశాల, శ్రీగాధ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు, ఆస్పత్రి భవనం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నిధులు మంజూరయి పనులు జరిగినట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో లింగన్నపేట, మల్లుపల్లి గ్రామాలలో బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టక ప్రజలు నానా అవస్థలు పడిన ప్రాంత నాయకులలో చలనం కనిపించడం లేదన్నారు. లింగన్నపేట హైలేవల్ బ్రిడ్జి నిర్మాణానికి డిసెంబర్‌లో నిధులు మంజూరు చేసినట్లు జీవో విడుదల చేసిన ఇప్పటీవరకు పనులు జరుగకపోవడం విచారకరమన్నారు. మండల వ్యాప్తంగా ఏ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణి చేయలేదన్నారు. కేజీ టు పీజీలోని పాఠశాలలో దూర ప్రాంతాల నుండి విద్యార్థులు అనేక మంది అడ్మీషన్లు తీసుకుని హస్టల్ వసతి లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. మండల కేంద్రంలో మూతపడ్డ బీసీ హస్టల్ తెరిపించడానికి అధికారులు పరిశీలించి వెళ్లి నెల రోజులు గడుస్తున్న ఏలాంటీ చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. వైద్య విధాన పరిషత్‌లోకి మారిన



ప్రభుత్వ ఆస్పత్రిలో ఇప్పటీవరకు క్యాడర్ పోస్టులు భర్తిచేయలేదని ఆరోపించారు. ఇలా ఎన్నో సమస్యలున్న మండలంలో మంత్రి కెటిఆర్, ప్రాంత బీఆర్ఎస్ నాయకులకు కాని కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. వాస్తవాలు వెల్లడిస్తున్న కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు ఇకనైన మానుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో పట్టణశాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, నాయకులు ఒరుగంటి నర్సింహులు, లచ్చయ్య, ప్రభాకర్, రాంచంద్రారెడ్డి, ఏదుల్, పంతం సురేష్, జెల్ల భూదయ్య, జంగం రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి పై హరీష్ వ్యాఖ్యలు అర్ధరహితం

### - బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:

కేంద్ర సహాయమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డిని మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి శిష్యుడని, నమ్మితే తెలంగాణను కుదవ పెడతారని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రవణ్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... కేసీఆర్ సమైక్యవాదని అందుకే తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్‌టిఆర్ శిష్యుడని అందుకే ఎన్‌టిఆర్ పేరు తన కొడుకు ఐటి మంత్రి తారకరామారావు అని పెట్టారని ఎద్దేవా చేశారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను అధికారంలోకి వచ్చాక ఐదు లక్షల కోట్ల అప్పుచేసి తెలంగాణను ఎవరికి కుదువ పెట్టారో ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరం కాలం నుండి రెండు పంటలు తీవ్రంగా నష్టపోయిన రైతులకు నయా పైసా ఇవ్వకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతుబంధు అందజేయకుండా మోసం చేస్తున్నది ఎవరు...? అందరికి తెలిసిందేనని ఆయన అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన రైతు చట్టాలకు మద్ధతు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు ప్రజలను మోసం చేశారో తేలి పోతుందని ఆయన పేర్కొన్నారు.

## నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

### -పంట పొలాలను పరిశీలించిన చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల అధినేత లక్ష్మినరసింహారావు

కోనరావుపేట,ప్రభాతవార్త




వాగు ఉధృతి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని కరీంనగర్ చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల అధినేత చల్మెడ లక్ష్మినరసింహారావు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో వాగు ఉధృతితో నష్ట పోయిన పంట పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధైర్యాన్ని కొల్పొవద్దని,తాము అండగా ఉంటామన్నారు. పంట నష్ట వివరాలను ఐటీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకవెళ్లి, బాధిత రైతులు పరిహారం అందించేలా తాను శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్ లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

## 25 రోజులుగా కొనసాగుతున్న జీపి కార్మికుల సమ్మె

### --మృతి చెందిన జీపి కార్మికుడికి శ్రద్ధాంజలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండల గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 25 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న జీపి కార్మికులు మాట్లాడుతూ.... సమ్మెలో భాగంగా శనివారం జరిగిన విషాద సంఘటనలో మాతోటి గ్రామపంచాయతీ కార్మికుడు అయిన కారోబార్ ఎర్రబాటి రాజు అకాల మరణం చెందినందున అతని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికునికి గత ఆరు నెలలుగా వేతనములు రానందున కుటుంబ పోషణ భారమై మనస్థాపం చెంది 23 రోజులుగా సమ్మె చేస్తున్న తరుణంలో ఆకాల మరణం చెందడం జరిగిందని తెలిపారు. అతని మరణానికి జమ్మికుంట మండల గ్రామపంచాయతీ కార్మికులు సంతాపాన్ని తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి అధ్యక్షులు కొప్పుల శంకర్, నాయకులు రవీందర్ రావు, సారయ్య, స్వామి, సతీష్, సంపత్, సంతోష్, సమ్మయ్య, సంజీవ్, ఉమా, వనిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించిన జగిత్యాలడిసిసీ అధ్యక్షుడు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి గ్రామానికి చెందిన చెవుల మద్ది లక్ష్మిరాజం పక్షపా తంతో ఇటీవల మృతి చెందగా ఆదివారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజీ జెడ్పిచై ర్‌పర్సన్) లక్ష్మిరాజం కుటుం బాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి,వారి కుటుంబాన్ని అన్ని విదాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో దిలీప్,నక్క అజయ్,తడగొండ విజయ్, కొమురయ్య, గంగాధర్, పోచయ్య,రవి, దుబ్బయ్య,కొండయ్య, బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## సీతంపేటలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఎసిపి విచారణ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదుపై గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు ఆదివారం విచారణ చేపట్టారు. ఇటీవల గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు అనే వ్యక్తి గ్రామ సర్పంచ్ పులిపాక నగేష్‌ను కులం పేరుతో దూషించాడని ఆరోపిస్తూ ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కాగా, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసులో పలువురు సాక్షులను విచారించి ఎసిపి, వారి వద్ద నుంచి వీడియోలను సేకరించారు. ఎసిపి వెంట మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు ఉన్నారు.

## హుండీ ఎత్తుకెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

శంకరపట్నం, ప్రభాత వార్త:

గుడి తాళాలు పగలగొట్టి హుండీ ఎత్తుకెళ్ళిన సంఘటన శంకరపట్నం మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం.... శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో కరీంనగర్ - వరంగల్ హైవే పైన ఉన్నటువంటి పెద్దమ్మ గుడిలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడికి వేసిన తాళం హుండీకి వేసిన తాళం పగలగొట్టి హుండీలో ఉన్న డబ్బులను దోచుకెళ్ళిన్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్పంచ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## రెండు కిలోల గంజాయి స్వాధీనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ స్వామి తన సిబ్బందితో కలిసి స్థానిక జిఎం కాలనీ వద్ద తనిఖీలు నిర్వహి స్తుండగా, ఒక ఆటోలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పందంగా సంచరిస్తుండగా, వాటిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారిని విచారించి, తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి రెండు కిలోల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. పెద్దపల్లికి చెందిన ఆ ముగ్గురు గంజాయి తరలిస్తున్న కల్లెపల్లి గోపి, కట్కూరి నగేష్, ఈర్ల శంకర్ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు మహారాష్ట్రలటోని జమీల్ అనే వ్యక్తి వద్ద నుంచి ఈ గంజాయి కొనుగోలు చేసి తీసుకొని వస్తున్నట్లుగా గుర్తించారు. నేరస్తులను తహశీల్దార్ సమక్షంలో పంచానమ నిర్వహించి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

వీర్నపల్లి, ప్రభాతవార్తః



తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన వీర్నపల్లి మండలం కంచర్లలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... బండి నాగలక్ష్మి దంపతులు ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లారు. శనివారం వచ్చే సరికి ఇంటికి వేసిన తాళం పగలగొట్టి కనిపించింది. ఇంట్లో వస్తువులతో పాటు బీరువాలోని బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయి. అందులో దాచుకున్న 1.50 లక్షలు, ఒక తులం బంగారం కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయడంతో ఘటనా స్థలాన్ని ఎస్సై నవత పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు. డాగ్ స్క్వాడ్, టవర్ డంపర్ సాయంతో దొంగలు పట్టుకుంటామని చెప్పారు.

కోరుట్ల వార్త

# సిఎం రిలీఫ్ ఫండ్ ఒక మంచి ప్రభుత్వ పథకం

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సిఎం రిలీఫ్ ఫండ్ ఒక మంచి ప్రభుత్వ పథకమని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని 173 మంది లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన 57,65,050 రూపాయల చెక్కులను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా పేద ప్రజల కోసం ఇలాంటి పథకాలు ప్రవేశ పెట్టలేదని, మన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పేద కుటుంబాల రోగులను దృష్టిలో పెట్టుకొని ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, పేద కుటుంబాల రోగులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మనం బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మర్చిపోవద్దని, అంతేగాకుండా సిఎం కెసిఆర్ పేద కుటుంబాల కోసం పలు ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. కార్య క్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్లు, ఎఎంసి చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని బెండపల్లి నుండి సంగెం వెళ్లే మార్గంలో ఉన్న వాగు పరివాహక ప్రాంతాల ప్రజలు భారీ వర్షాలతో నిరాశ్రయులు కాగా వారికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో భారీ వర్షాలతో నిరా శ్రయులైన వారిని ప్రభుత్వం గుర్తించి వారికి సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, నయీం, వాసీం, సత్యనారాయణ, వాజిద్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

పట్టణంలో ఇటీవల వచ్చిన వరదలకు ఇళ్లలోకి నీళ్ల రావడంతో నిత్యావసర సరుకుల పూర్తిగా కోల్పోయిన 60మందికి పైగా నిర్వాసితులకు తహశీల్దార్ మహ్మమద్ అబ్దుల్ ఖయ్యూం, సబ్ ఇన్స్‌పెక్టర్ తాళ్లపల్లి అజయ్ ఆధ్వర్యంలో



నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహ్మమద్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ వర్షాల వలన నిత్యవసరాలు కోల్పోయిన వారికి పప్పు, నూనె తదితర సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీచెన్నకేశవనాథ ఆలయంలో జిల్లా జడ్జీ పూజలు

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయం శ్రీచెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర సూర్యనారాయణ స్వామి ఆలయంను జగిత్యాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి.నీలిమ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సదాశివరెడ్డి, కోశాధికారి చౌదారపు లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు మేకల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించినందున పట్టణంలోని 21వ వార్డులోని ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రముఖ, సీనియర్ వైద్యులు వై.అనూప్‌రావు మాట్లాడుతూ భారీ వర్షాలు కురవడంతో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచివడపోసిన నీళ్లను తాగాలని, దోమల బారి నుండి కాపాడుకోవాలని, నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 8వందల మంది రోగులను పరీక్షించి, రక్తపరీక్షలునిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి అన్వేష్, దిలీప్‌రావు శంకర్, మనోజ్‌కుమార్, రమేష్, నరేష్, కౌన్సిలర్ సయ్యద్ అన్వర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన నల్లా మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బోనగిరి సమ్మయ్య బైక్ నుంచి పడి తీవ్ర గాయాలపాలవగా, సంఘటన స్థలానికి చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి హుటాహుటిన ఆటోలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించాలని సూచించగా, అంబులెన్స్‌లో డీజిల్ ఖర్చులకు సహాయం చేసి కరీంనగర్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత 25 రోజుల నుంచి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతూ సమ్మె శిబిరాన్ని సందర్శించి, మాట్లాడారు. అనంతరం కార్మికులతో సహపంక్తి భోజనాలు చేశారు. తమ హక్కులను నెరవేర్చాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19500 రూపాయలుఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎండి.ఖాజా, మాడిపల్లి తిరుపతి, కురిక్యాల రాజయ్య, బాలసాని పర్శ రాములు, కాల్వల రాజమౌళి, కట్ల శ్రీనివాస్, కొత్త సత్యనారాయణ, బుర్ర రమేష్, కాటు శ్రీనివాస్, దొంత కనకయ్య, జంగంపల్లి నరేష్, పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఏగోలపు సదయ్య గౌడ్ వెంట బిజెపి నాయకులు రాజమహంత, సయ్యద్ సజ్జత్, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, బాలసాని సతీష్ గౌడ్, మ్యాకల తిరుపతి, వీరగోని కిరణ్ గౌడ్, గడ్డం లక్ష్మణ్, రవి యాదవ్, బొట్టు శేఖర్ గౌడ్, మహేష్ చారి, ములుగూరి రాజవీరు గౌడ్ తదితరులున్నారు.

## జీవన్‌రెడ్డిపై విమర్శలు సరికాదు

రాయికల్, ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ, బీసీ నాయకులు జక్కుల సాగర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బలహీన వర్గాలకు ప్రస్తుతం ఉన్న రిజరేషన్లు 40శాతంకు పెంచాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనడం హర్షనీయమన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సైతం బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించేలా చర్యలు చెపడుతున్నారని, బీసీ నాయకులాలు భోగ శ్రావణి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఆరాటపడుతుందన్నారు. శ్రావణి అధికార పార్టీలో ఉన్నప్పుడు బీసీలకు ఎం చేసిందని ఎద్దేవా చేశారు. ఇలాంటి విమర్శలు మానుకోవాలని హితవు పలుకుతున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు హరీష్, గంగాధర్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని సంఘమిత్ర యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షునిగా పాలడుగు రంజిత్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా జిల్లాల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎద్దండి జితేందర్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీకాంత్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పడిగెల జితేందర్‌రెడ్డి, జిల్లాల నాగరాజురెడ్డి, కన్నవేణి వేణుగోపాల్‌రెడ్డి, లక్కాడి రవీందర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

## శభాష్ యాదయ్య...

రుద్రంగి, ప్రభాతవార్త :

గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును మరమ్మతులు చేయించిన నూర 14వ వార్డు సభ్యులు నూర యాదయ్యను ప్రజలందరూ శభాష్ అంటూ ప్రశంసిస్తున్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరాచౌక్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వేములవాడ నుండి కోరుట్ల వెళ్ళే ప్రధాన రహదారి బురదమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించిన 14వ వార్డు సభ్యులు నూర యాదయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ఆదివారం జేసీబీ ఏర్పాటు చేసి గుంతలను పూడ్చారు. ప్రభుత్వం- పాలకులు రోడ్డు మరమ్మతులకు ముందుకు రాకపోవడంతో వార్డు సభ్యులు యాదయ్య మానవత్వంతో రోడ్డు శ్రమదానానికి శ్రీకారం చుట్టడంతో యాదయ్యను మండల ప్రజలు అభినందించారు.



# జగిత్యాల వార్త

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని వాసవి గార్డెన్‌లో తెలంగాణలో పదో తరగతి, ఇంటర్మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీ వాసవి ట్రస్టు ద్వారా ప్రతిభ పురస్కారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు హాజరయ్యారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి ట్రస్ట్ సభ్యులు,నాయకులు కార్యకర్తలు,పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతకు ధన్యవాదాలు తెలిపిన విఆర్‌ఏలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గ్రామాల్లో పనిచేస్తున్న విఆర్‌ఏలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేస్కేల్ అమలు పరుస్తూ,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తూ,వారి విద్యార్హతకి తగిన పదోన్నతులు కల్పిస్తున్నట్లు,జీవో ఇచ్చిన శుభ సందర్భంగా ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏల జిల్లా అధ్యక్షుడు ద్యాగల గంగారాం,జనరల్ సెక్రటరీ తుమ్మల నాగరాజ్,ట్రెజరర్ కోమల్ల శంకర్,కన్వీనర్ భూపెల్లి శంకర్,సభ్యులు లక్కం సుధాకర్,చింతల వీరయ్య,మిట్ట స్వామి,బోరిగం గంగాధర్,పుర్ర వినోద్,గోరవంతులు సుధాకర్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి తీరాన ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గోదావరి నదికి వచ్చిన సుమారు 200 మంది భక్తులు,యాత్రికులకు అన్న దానం నిర్వహించారు. లయన్స్ క్లబ్ బాధ్యులైన ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్ట మనేని బాబురావు జన్మదినం సందర్భంగా ఇట్టి కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,లయన్స్ క్లబ్ బాధ్యులు సాయిని సత్యనారాయణ,పెద్ది శివకుమార్,ఒజ్జల మోహన్,జక్కు దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల తాకిడికి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ సూరంపేట వద్ద భారీ వర్షాలకు తెగిన రోడ్ల మరమ్మత్తు పనులను,సంద్రాలపల్లి,చింతలపల్లి బ్రిడ్జిని ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరిశీలించి బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయించి త్వరలోనే పనులు ప్రారంభిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,కోనాపూర్ సర్పంచ్ చెక్కపెల్లి స్వామిరెడ్డి,మల్యాల మహిపాల్,ఏగుర్ల తిరుపతి,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఊట్నూరి మల్లారెడ్డి,బసనవేని మహేష్,భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అంకం రాజేశం,నాయకులు గంగుల మల్లేష్‌యాదవ్,బొద్దు రమేష్,పులి శ్రీనివాస్,అజయ్‌రెడ్డి,కాయిత రాజు,బండి రాజు, వినోద్,శేఖర్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల,వృద్ధుల ఆశ్రమానికి రూ.12 వేలు అందజేత

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన,శివనగర్ కాలనీలో ఉన్న శివ గాయత్రి అనాథ పిల్లల,వృద్ధుల ఆశ్రమమునకు ఆదివారం జగిత్యాల పట్టణానికి చెందిన బిల్డర్ గాద్దగ్ రవి గౌడ్-సరితలు ఆశ్రమమున విచ్చేసి రూ.5 వేలు నగదు జగిత్యాల పట్టణానికి చెందినర గాజుల రాకేష్, బోరె రాజశేఖర్,బొక్కల మహేష్,సిరికొండ రాజ్ కుమార్,మిత్రబృందం ఆశ్రమానికి విచ్చేసి రూ.4 వేల విలువగల నిత్యావసర సరుకులు,గంప అరుణ జన్మదినం సందర్భంగా అరుణ-ప్రసాద్ దంపతులు విచ్చేసి రూ.3 వేలు ఆశ్రమ నిర్వాహకులు శ్రీసూరజ్ శివశంకర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో ఎనుగుర్తి ప్రసాద్, లింగయ్య పాల్గొన్నారు. బాపురెడ్డి, సుదర్శన్, సత్తయ్య,తదితరులు దాతలను అభినందించారు.

### తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఓదార్పు.....

గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన బిద్రి లక్ష్మణ్ ఇటీవల గుండె పోటుతో మరణించారు.నిలువ నీడలేని ధీనస్థితిలో ఉన్న భార్యా పిల్లలకు జగిత్యాలలోని తమ శివగాయత్రి పిల్లల,వృద్ధుల ఆశ్రమంలో చేర్చుకొని తల్లితో సహా పిల్లలకు ఆశ్రయమిచ్చి



పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని ఆశ్రమ నిర్వాహకులు శ్రీ సూరజ్ శివశంకర్ చిల్వాకోడూర్ గ్రామానికి వెళ్లి బాధితురాలిని,బంధువులను కోరినారు.

## ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ కోరారు.జగిత్యాల జిల్లా కొండగట్టులోని బృందావనం గార్డెన్‌లో ఆదివారం జరిగిన చొప్పదండి నియోజకవర్గ తెలంగాణ ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్టీ,ఎస్సీ జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాలు బాగుపడుతాయని ఆశించిన తమకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో దళిత,గిరిజన జర్నలిస్టులు ఇంకా వివక్షతకు గురవుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.చాలి చాలని వేతనాలతో పత్రికల్లో పనిచేస్తూ సమాజ సేవలో ముందుకు సాగుతున్న తమను ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు.దళిత సంక్షేమ పథకాలు అయిన డబుల్‌బెడ్ రూం, దళిత బంధు,నివాస స్థలాలు ఇవ్వాలని మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు.ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దళిత,గిరిజన జర్నలిస్టు వైద్యం పిల్లలకు కార్పొరేట్ విద్య సంస్థల్లో ఉచిత విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, కార్యదర్శి విజయ్‌శంకర్,జిల్లా నాయకులు గంగాధర మోహన్,జగిత్యాల జిల్లా కార్యదర్శి మల్యాల సతీష్,చొప్పదండి నియోజ కవర్గ అధ్యక్షులు గడ్డం రమేష్,కార్యదర్శి పార్లపల్లి జలేంధర్,కోశాధికారి దుమ్మ సురేష్, కొత్తూరి పవన్,బర్ల నరేష్,బొడ్డు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

### టిబిసి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :



జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని టిబిసి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం టిబిసి జెఏసి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతాజీ కాలేజీ సమావేశ మందిరంలో బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు అనే అంశంపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హరి అశోక్‌కుమార్ హాజరై మాట్లాడారు.దేశంలో అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు విద్య,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలవు తున్నాయి.కానీ బిసిలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో,రాజకీయాల్లో రిజర్వేషన్లు అమలు కావడం లేద న్నారు. రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన తొమ్మిది మంది మంత్రులు ఉండాలి.కానీ ముగ్గురే ఉన్నారు.వచ్చే పార్లమెంటు అసెంబ్లీలో ఎన్నికల్లో బిసిలకు అన్ని పార్టీలు జనాభా ప్రాతిపదికన టికెట్లు కేటాయించాలని కోరారు.కేంద్రం పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు.దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దేశంలోని ప్రతిష్టాత్మకంగా విశ్వ విద్యా సంస్థలు ఐఐటీ, ఐఐఎం, సెంట్రల్ యూనివర్సిటీలో బిసి విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లింపుకు ఆదేశాలు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,ఆకునూరి శంకరయ్య,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మణ్,శివ ప్రసాద్, యువజన జెఏసి అధ్యక్ష,కార్యదర్శులు కూసరి అనిల్‌కుమార్,వంబాల రాంకుమార్,మహిళా జెఏసి అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,ఉమ్మడి జిల్లా విద్యార్థి జెఏసి అధ్యక్షుడు ధోనూరి భూమాచారి,టిబిసి జెఏసి సంక్షేమ యువజన, మహిళా,విద్యార్థి,ఉద్యోగ జెఏసి జిల్లా డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను రైతులు వినియోగించుకోవాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సహకార సంఘాలను రైతులు వినియోగించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో నూతన ప్యాక్స్ గోదాం భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత సురేష్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,సర్పంచ్ అంకం మమతసతీష్,ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీను,రైతుబంధు మండల కన్వీనర్ నక్క రవీంద్రరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,వివిధ గ్రామాల సర్పంచ్లు,ఎంపిటిసిలు,ప్యాక్స్ డైరెక్టర్లు,నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

# తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-కాంగ్రెస్‌లో పెరిగిపోతున్న చేరికలు**
**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారాని అందుకే కాంగ్రెస్‌లో చేరికలు పెరిగిపోతున్నాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన పలువురు సోమిడి శివ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి జువ్వాడి నర్సింగరావు కండువ కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జెండాను జువ్వాడి ఆవిష్కరించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకానున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్‌ని నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను నట్టేట ముంచాడాని వారి కుటుంబ స్వలాభం కొరకు మాత్రమే సిఎంగా కెసిఆర్ పనిచేస్తున్నారే తప్ప ప్రజల సంక్షేమం కోసం కాదన్నారు. ఇటీవల అకాల భారీ వర్షాల వలన రాష్ట్రం అతలాకుతలాం అయితే సిఎం కెసిఆర్ మాత్రం ఫాంహౌజ్ విడిచి బయటకు రాకపోవడం అర్థం కావడం లేదని అంతేగాకుండా ప్రజల గురించి పక్కన పెట్టి మహారాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు పేపర్‌కు మాత్రమే పరిమితమయ్యాయి ఆచరణకు నోచుకోలేదని తెలిపారు. దళితబంధు రాష్ట్రంలో ఎంతమందికి ఇచ్చారో తెలపాలని దళితబంధుకేవలం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అనుచరులకు మాత్రమే మంజూరు చేశారాని కానీ అసలు దళితులెవరికి దళిత బంధు రాకపోవడం బాధాకరమన్నారు. కెజిటు పిజి ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, పేద ప్రజల గృహ నిర్మాణానికి ఐదు లక్షల సహాయం, డబుల్ బెడ్ రూం ఇళ్ళు, జర్నలిస్టులకు ఇళ్ళు, రైతులకు ఋణమాఫీ, రైతులకు ఉచిత ఎరువులు పంపిణీ ఇలా చెప్పుకుంటు పోతే సిఎం ఇచ్చిన హామీలన్ని విస్మరించారాన్నారు. ఆకాల వర్షాలకు రైతులు వేల ఎకరాల్లో నష్టపోతే నష్టపరిహారం కోసం ఇప్పటివరకు ఎలాంటి గైడ్‌లైన్స్ ఇవ్వలేదని అసలు రైతులకు నష్టపరిహారం ఇస్తారా లేదా అని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకి ఓట్లు వేసి గెలిపిస్తే ఆయనేమో నియోజకవర్గ ప్రజలను, రైతులను గాలికోదిలేసారే తప్ప ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులను, పంటపొలాలను ఒక్కసారి కూడా పరిశీలించలేదన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని రాష్ట్రంలో త్వరలో రాబోయేది రైతు ప్రభుత్వంమని అంటే కాంగ్రెస్ ప్రభుత్వమని రైతులకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, అంజిరెడ్డి, అందె మారుతి, అబ్దుల్ హఫీజ్, ఎండి ముఖీమ్, బెజ్జారపు శ్రీనివాస్, నరేష్, సురేష్, జెట్టి లక్ష్మణ్, వెంకటేష్, బొడ్ల ఆనంద్ పాల్గొన్నారు.

## ఘనంగా బాబురావు జన్మదిన వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్యక్షుడు కనుక సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఆటో డ్రైవర్లకు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అక్కడే లయన్స్‌క్లబ్ రిజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు క్యాతం సురేష్‌రెడ్డి, కనుక నరేష్, పుప్పాల మహేష్, శివరాత్రి నర్సయ్య, అటో డ్రైవర్లు శివరాత్రి నర్సయ్య, కుంట రాజు, ఉయ్యాల లక్ష్మణ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 13న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 13న కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండలాధ్యక్షుడు అయ్యోరి దశరథం అధ్యక్షతన మల్లాపూర్‌లోని వెంకటేశ్వర దేవాలయ కళ్యాణ మండపంలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సన్నాహక సమావేశం నిర్వహించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, సాంబారి ప్రభాకర్, గడ్డం మధులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పద్మశాలి కుల సభ్యుడు ఈ యుద్ధభేరికి తరలివచ్చి మానవహక్కులకై పోరాడాలని, మన ఓటు బ్యాంకు శక్తిని ప్రదర్శించాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సీట్లు, టికెట్లు కేటాయించేలా రాజ్యాధికార సాధన కోసం పద్మశాలీలు సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు జక్కని కుందన్, గాజంగి సుదర్శన్, సిరిపురం రవీంధర్, పెంబి మహేంధర్, రుద్ర రాంప్రసాద్, మోర సతీస్, ఆయా గ్రామాల పద్మశాలి సంఘ అధ్యక్షులు, కుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



బెంగళూరులో జరుగుతున్న జాతీయ యువజన కాంగ్రెస్ సమ్మేళనంలో పాల్గొన్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కెపిసిసి అధ్యక్షులు డి.కె. శివకుమార్‌ను యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజక వర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌడగని వెంకటేష్‌లు బెంగళూర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివ కుమార్‌కు ధర్మపురి శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## పద్యకవి వెంకట్‌కు జాతీయ త్రిభాషా శతావధాన సాహిత్య పృచ్ఛక సన్మాన పురస్కారం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ప్రముఖ పద్య కవి, వ్యాఖ్యాత, మల్లినాథసూరి కళాపీఠ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు, మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాలకు చెందిన సంస్కృతోపన్యాసకులు బి.వెంకట్ జాతీయ త్రిభాషా శతావధాన సాహిత్య పృచ్ఛక సన్మాన పురస్కారం మును సప్తఖండ అవధాన సార్వభౌమ బిరుదాంకితులు, శ్రీపణవ పీఠం అధిపతి, బ్రహ్మశ్రీ వద్దపర్తి పద్మాకర్, సహస్రావధాని కోట వెంకటలక్ష్మి నృసింహం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డా.మద్దూరి సుబ్రహ్మణ్యం సత్యనారాయ, దర్శనం మాస పత్రిక సంపాకులు మారుమాములు దత్తాత్రేయ శర్మ, నిర్వహకులు పోచనపెద్ది సుబ్రహ్మణ్యంచేతుల మీదుగా అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రం, బెంగుళూరులోని శంకరపురం శ్రీ శృంగేరి శంకరమఠము, శ్రీ భారతి తీర్థ సమావేశంలో 28,29,30 తేదిలలో బెంగుళూరు శంకరమఠం, బడి-గుడి ఆధ్వర్యంలో జరిగిన త్రిభాషా మహా మహాస్రవధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్‌కి 17వ త్రిభాషా శతావధానంలో బి.వెంకట్ ఈ పురస్కారంను స్వీకరించారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి వంద మంది పృచ్ఛకుల్లో వెంకట్ ఒకరు. ఆయన నమస్యాపురణం, దత్తపది, ఆశువు, అవధాన సాహిత్య ప్రక్రియల్లో అవధానిని ప్రశ్నించారు. భారతీయ సంస్కృతి వైభవం, సమాజమునకు మానవీయ మూల్యాలు, సమాజం-చైతన్యవంతం అనే ఆంశాలపై అవధానిని ప్రశ్నించగా సహస్రవధాని వద్దిపర్తి పద్మాకర సరిఐన సమాధాన పద్యాలను అలవోకగా చెప్పారాని వెంకట్ తెలిపారు.కాగా గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అధ్యాపక బృందం, కవులు, కళాకారులు వెంకట్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వోరగంటి ఆనంద్

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఆరెపల్లి పోచయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం రాష్ట్ర ఆహార భద్రతా కమీషన సభ్యుడు వోరగంటి ఆనంద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు కొండ్ర సంపత్, రజక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పూసల సంపత్‌కుమార్, తాటిపెల్లి అంజయ్య, వోరగంటి యువసేన నాయకులు పాల్గొన్నారు.

## బుద్దార్తి బుచ్చయ్య నుసన్మానించిన ఎంపిపి

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని రామయ్యపల్లె మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య రైతుల భాధలను కష్టాలను,చేసిన అప్పులను తీర్చలేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేటి సమాజానికి అద్దం పట్టేలా యూట్యూబ్ ఛానల్ ద్వారా లఘు చిత్రాన్ని తానే స్వయంగా రైతు వేషంలో నటిస్తూ అద్భుతమైన షార్ట్ ఫిలింలో అందించారు.ఈ సంధర్భంగా రాష్ట్రంలో ఉత్తమ అవార్డు రావడాన్ని పురస్కరించుకోని తమ సహచర విద్యార్థి బాల్య స్నేహితులు కన్నూరి శ్రీశైలం మరియు రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఆద్వర్యంలో రామయ్యపల్లె గ్రామ ప్రజల మద్య ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామం నుండి సర్పంచ్ గా సేవలందించి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తీర్చి దిద్దిన బుచ్చయ్య పటేల్ కు ఇలాంటి అరుదైన గౌరవం దక్కినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి వనం రాంచెందర్,అర్చకులు మురళీదర్ రావు,కన్నూరి మల్లేష్,ఎదునూరి శ్రీనివాస్,దేవునూరి ఓదెలు,అడ్డూరి మల్లయ్య,గట్టయ్య, మల్యాల శేఖర్,శీలం రాజయ్య,మాటేటి శ్రీనివాస్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో 6వ తరగతిలో మిగిలిన సీట్లకు ప్రవేశపరీక్ష

**-ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఆన్‌లైన్ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు జాయిన్ అయినప్పటికి ఇంకా మిగిలి ఉన్న సీట్ల కోసం మరోసారి 6వ తరగతికి ప్రవేశ పరీక్ష ఆగష్టు 3వ తేదీన ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు మోడల్ స్కూల్లోనే పరీక్ష నిర్వహణ ఉంటుందని ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ తెలుపుతున్నారు. మండలంలోని 17 గ్రామాలకు చెందిన విద్యార్థులు మాత్రమే ఈ 6వ తరగతి ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులని అంటున్నారు. అన్‌లైన్ ధరఖాస్తులు కాకుండా నేరుగా ప్రవేశ పరీక్ష రాయవచ్చని, పూర్తి వివరాలు పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు తెలియజేయబడునని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.




# పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-కోనరావుపేట క్రాస్‌రోడ్డు వద్ద రాస్తారోకో**

**-వాహనాల రాకపోకలకు అంతరాయం**

కోనరావుపేట,ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల స మస్య టలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కోనరావుపేట క్రాస్‌రోడ్డు వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 రోజులు పంచాయతీ కార్మికులు సానుకులుంగా తమ సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చెప్పటినప్పటికి, ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదన్నారు. పంచాయతీ కార్మికులను దేవుళ్లతో పోల్చిన సీఎం కేసీఆర్ వారికి సమస్యలు వస్తే పరిష్కరించడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నాడని ఆరోపించారు. సోమవారం కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తమ న్యాయమైనా డిమాండ్లను పరిష్కరించే వరకు ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి,ప్రగతి భవన్ ముట్టడితో పాటు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికైనా కార్మికులు న్యాయమైనా డిమాండ్లను సానుకులంగా స్పందించి, వారికి న్యాయం చేయాలని ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. గంట



పాటు రోడ్డు పై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై అంజనేయులు సంఘటన స్థలానికి చేరుకోని కార్మికులకు నచ్చుజెప్పి రాస్తారోకోను విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# వరద బాధితులను సింగరేణి ఆదుకోవాలి

**- టిజిఎల్‌బికెఎస్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ సంవత్సరం గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన అకాల వర్షాల కారణంగా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడ్డారని, వెంటనే సింగరేణి యాజమాన్యం వారిని అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ, జాయింట్ సెక్రటరీ ఎస్.మల్లేష్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. గత అనేక సంవత్సరాల నుంచి నేటి వరకు సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు వారి యొక్క సాగు భూములను, నివాస గృమాలతోపాటు మరెన్నో రకాల ఆస్తులను సర్వం దార పోస్తున్నట్లు వారు గుర్తు చేశారు. గత అనేక సంవత్సరాలుగా సింగరేణి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు సింగరేణికి ఏమాత్రం సంబంధం లేని ప్రాంతాలకు ప్రభుత్వాలు దారి మళ్లించడం నిత్యకృత్యంగా జరుగుతుందని మండిపడ్డారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పుణ్యమా అని ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం సింగరేణిని వారి జేబు సంస్థగా మార్చుకొని ఇష్టానుసారంగా సింగరేణి డబ్బులను నీళ్లలా ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గోదావరి పరివాహక ప్రాంతం ప్రజలకే సింగరేణి కేటాయించే అభివృద్ధి నిధి ఖర్చు పెట్టేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో టిజిఎల్‌బికెఎస్ ఐఎఫ్‌టియు నాయకులు ఎం.కొమురయ్య, ఎన్‌సి.బాబు, ఎం.దుర్గయ్య, కె.మొగిలి, రాజేందర్, నాగరాజు, శేఖర్, సాంబయ్య, బొట్టు రవితోపాటు తదితరులున్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బామ్లానాయక్ తండాలోని పలువురికి బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పీట్ల గోపాల్ ఆదివారం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. తండాకు చెందిన బదావత్ మంగమ్మ, ఇస్లావత్ రాజు, బదావత్ అంజలి అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందారు. జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తుకు చేరుకోగా, బదావత్ మంగమ్మకు 28వేలు, ఇస్లావత్ రాజుకు 20వేలు, బదావత్ అంజలికి 20వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు పీట్ల గోపాల్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ అందుబాటులోకి వచ్చిందని, ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ చెక్కుల సహాయం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో కన్నాల సింగల్ విండో వైస్ చైర్మన్ కుడికాల సురేష్, మాజీ ఉప సర్పంచ్ పుప్పాల దయానంద్, గ్రామ శాఖ అధ్యక్షులు అంజి నాయక్, ఇతర బిఆర్‌ఎస్ నాయకులు బదావత్ రవి, బదావత్ మోహన్, ఇస్లావత్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# అన్నదాతకే అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ గట్టమనేని బాబు రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కల మద్దికుంట గ్రామంలో వరినాట్లు వేస్తున్న 70 మంది రైతు కూలీలకు, రైతులకు మధ్యాహ్నాం 12.30గంటలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ గట్టమనేని బాబు రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 650పైన ఉన్న లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గట్టమనేని బాబు రావు ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకుంటూ ఇంటర్నేషనల్ డైరెక్టర్‌గా ప్రపంచ వ్యాప్తంగా అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపాలని లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి కోరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా జాయింట్ సెక్రటరీ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, సెక్రటరీ వేల్పుల రమేష్, వైస్ ఎంపిపి ముత్యాల రాజయ్య, సీనియర్ సభ్యులు మట్ట రాంరెడ్డి, ఆరెపల్లి కుమారస్వామి తదితరులున్నారు.

# సిఎం కెసిఆర్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ శివాజీనగర్ పటేల్ వాడలో ఎమ్మెల్యే చందర్ భరోసా బస్తీ బాట చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. అదేవిధంగా కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా రూ.15లక్షలతో డివిజన్‌లో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటి కులాయిలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలోమేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు అడ్డాల స్వరూప రామస్వామి, అయిత శివకుమార్, కో ఆప్షన్ మెంబర్ చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, తోడేటి శంకర్ గౌడ్, తానిపర్తి గోపాల్ రావు, చెలుకలపల్లి శ్రీనివాస్, దాసరి ఎల్లయ్య, తౌటం సతీష్, నడిపల్లి వెంకటేశ్వర్లు, గాదె శంకర్ తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన రత్నం సంపత్ తండ్రి రత్న ఓదెలు అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం పార్థివదేహాన్ని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సందర్శించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఆయన వెంట నాయకులు దాసరి చంద్రమౌళి, తీగల సత్యనారాయణ, రత్న కొంరయ్య, రత్న రవీందర్, రత్న నాగరాజు, రత్న సమ్మయ్య, పాల జంపయ్య, అక్కపాక లక్ష్మయ్య, రత్న మల్లేష్, రత్న భారత్, రత్న నర్సయ్య, రత్న స్వామి, కాశిపాక దుర్గయ్య, అక్కపాక ప్రభాకర్, అక్కపాక శ్రీనివాస్ ఉన్నారు.

# మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలి

**- జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామి**

ముత్తారం, ప్రభాతవార్త.



మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో ముందుండేలా ఒక తాటిపైకి రావాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం ముత్తారం మండల మున్నూరు కాపు కన్వీనర్ సల్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామి ముఖ్య అతిథిగా మాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుండేలా ఒకరికొకరు తోడ్పాటును అందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కులస్తులకు ప్రత్యేకంగా గుర్తింపు పొందేలా ప్రతీ ఒక్కరూ సాగాలని సూచించారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేలా పోరాడాలని అన్నారు. ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మాణించారు. మొట్టమొదటి సారిగా మండల కేంద్రానికి వచ్చిన జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామితోపాటు మంథని డివిజన్ అధ్యక్షుడు ఆకుల కిరణ్‌ను కులస్తులు శాలువాలతో సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, కులస్తులు పుల్లెల కిరణ్, ఉప్పు శ్రీనివాస్, గాదం శ్రీనివాస్, ఒద్ది తిరుపతి, చిగురు విద్యాసాగర్, తిత్తుల శ్రీనివాస్, రాగుల సతీష్, గిరి వీరేందర్, నిమ్మతి ఆశాలు, రమేష్, గంగుల శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్, తాడూరి కిషన్, రమేష్, తోట సత్తయ్య, లింగం చిన్నమల్లయ్య, శేరు స్వామి, దొడ్ల రాజ్‌కుమార్, సల్ల ఆగయ్య, కలికోట సతీష్ తదితరులున్నారు.

# ఎస్‌ఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్‌ఎస్ నేతలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి ఎస్‌ఐగా కొత్తగా విధుల్లో చేరిన వెంకటేశ్వర్లును బస్వాపూర్ బిఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ వెంకటేశ్వర్లుకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరజ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ బూరుగుపల్లి మల్లేశం, మాజీ ఏఎంసి డైరెక్టర్ మోతె మహేష్ యాదవ్, ప్రవీణ్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరద ముంపు గ్రామాల్లో సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలి

## - సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు




**మంథని - ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీవర్షాలు వరదలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో ముంపునకు గురైన గ్రామాల్లో అధికారులు పంట నష్టంపై సర్వే చేపట్టాలని అదేవిధంగా అవరసమైన గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సూచించారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంథని నియోజకవర్గంలోని కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్, పంకెన మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి వర్షాలతో మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ బ్యారేజీ బ్యాక్ వాటర్ మూలంగా నీటమునిగిన పంటపోలాలపైన సంబధిత అధికారులు వెంటనే సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ స్థంబాలు ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినటంతో అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయాలన్నారు. అదేవిధంగా అనేక గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైన్లు లీక్ కావటంతో గ్రామాల్లో మంచినీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. గత సంవత్సరం భారీ వర్షాలకు నాచారం వీరాపూర్, రుద్రారం, తాడిచెర్ల, ఒడిపిలవంచె, గుండ్రాత్‌పల్లి, గంగారం చెరువులు పెద్దమొత్తంలో గండి పడగా సంవత్సరం గడిచినా చెరువులకు పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేయించలేదన్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాలతో చెరువుల్లో నీరు నిలువ ఉండక పోవటంతో చిన్న సన్నకారు రైతుల పంటలకు సాగునీరు అందక వారు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అధికారులు వెంటనే స్పందించి గండి పడిన చెరువులను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆయన పేర్కొన్నారు. కాటారం నుండి పెద్దపల్లి రహదారులకు మరమ్మతులు చేయించి ప్రయాణికులు ప్రమాదాలకు గురికాకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో చేతిపంపులను వెంటనే రిపేరు చేయించాలని డ్యామేజ్ అయిన వాటిని కండిషన్‌లో ఉంచాలన్నారు. మంథని నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ట్రాన్స్‌ఫార్మర్లు రిపేరు చేసే మొబైల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ శ్రీహర్షిణి, భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

# నత్తకు నడప నేర్పుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు

మొదటి పేజీ తరువాయి..



ఆరు నెలల క్రితం కొడిమ్యాల నాచుపల్లి గ్రామాల మధ్య 4 కోట్ల 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణ పనులను సంబంధిత అధికారులు చేపట్టారు. కాంట్రాక్టర్ బిల్లు చెల్లింపులో జాప్యం జరగడంతో బ్రిడ్జి పనులు నిలిచిపోయినట్లు తెలిసింది. బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తయ్యే వరకు తాత్కాలిక రోడ్డు పోసిన వర్షం తాకిడికి కొట్టుక పోవడం జరిగింది. వేములవాడ నుంచి నాచుపల్లి కొండగట్టు జగిత్యాలకి వెళ్లాలంటే పూడూర్ మీదుగా ఆర్టీసి బస్సులు నడవడం జరుగుతుంది. ప్రైవేట్ వాహనాలు ద్విచక్ర వాహనాలు రాకపోకలు నిలిచిపోయినాయి. కొట్టుకపోయిన రోడ్డును మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వివిధ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి ఆయా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు వాపోయారు. అట్లాగే మండలంలోని వర్షం తాకిడికి తెగిపోయిన సంద్రల్లపల్లి, గోపాల్‌రావుపేట, గ్రామాల రోడ్లు, చెప్యాల ఊర చెరువు, మత్తడి దగ్గర రోడ్డు తెగిపోవడంతో రాత్రి వేళల్లో గుంతలలో పడి ప్రజలకు ప్రమాదాలు పొంచి ఉండే అవకాశాలు ఉన్నాయి. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎంపిపి స్వర్ణలత, జెడ్పిటిసి ప్రశాంతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారులు, పట్టించుకోని నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలిక రోడ్డును మరమ్మత్తు చేయించాలి. వివిధ గ్రామంలో తెగిపోయిన రోడ్ల గుంతలను పూడ్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్‌ఎండిసి క్రికెట్ ట్రోఫీ ఫైనల్లో సింగరేణి

### - సెమీ ఫైనల్‌లో హెచ్‌ఎఎల్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం

### - ఈ టోర్నీలో ఓటమి లేని జట్టుగా రికార్డు - ఆగస్టు 6న భెల్‌తో ఫైనల్ మ్యాచ్



**గోదావరిఖనియైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఎనిమిది ప్రభుత్వ రంగ సంస్థలు తలపడుతున్న ప్రతిష్టాత్మక ఎన్‌ఎండిసి క్రికెట్ టోర్నీలో సింగరేణి కాలరీస్ జట్టు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం హైదరాబాద్‌లోని విజయ్ ఆనంద్ క్రీడా మైదానంలో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో సింగరేణి జట్టు హిందుస్థాన్ ఏరో నాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్) జట్టుతో తలపడింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హెచ్‌ఎఎల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 108 పరుగులు మాత్రమే చేయ గలిగింది. హెచ్‌ఎఎల్ జట్టులో ఓపెనర్ సందీప్ కుమార్ అత్యధికంగా 48 పరుగులు చేశాడు. సింగరేణి జట్టు బౌలర్లు జగదీష్ రెండు వికెట్లు, మహేష్ రెండు వికెట్లు, హరికిషన్ ఒక వికెట్ తీసి కట్టుదిట్టమైన బౌలింగ్ చేసి హెచ్‌ఎఎల్ జట్టును తక్కువ స్కోర్‌కు పరిమితమయ్యేలా చేయడంలోసఫలమయ్యారు. 109 పరుగుల లక్ష్య సాధనతో బరిలో దిగిన సింగరేణి జట్టు ఓపెనర్లు శశి కాంత్, డేవిడ్ రిచర్డ్స్ దూకుడుగా బ్యాటింగ్ చేశారు. ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడటమే కాకుండా తొలి వికెట్‌కు కేవలం 9 ఓవర్లలో 76 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. 47 పరుగుల వద్ద డేవిడ్ రిచర్డ్స్ అవుట్ అయ్యాక, జట్టు కెప్టెన్ శశి కాంత్ నిలకడగా ఆడుతూ జట్టుకు విజయాన్ని అందించారు. డేవిడ్ రిచర్డ్స్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ టోర్నీలో సింగరేణి జట్టు లీగ్ దశలో తాను ఆడిన ఈసిఐఎల్, మిధానీ, ఎన్‌ఆర్‌ఎస్‌ఈ జట్లను ఓడించి ఓటమి లేని జట్టుగా నిలిచింది. ఆగస్టు 6వ తేదీన (ఆదివారం) ఫైనల్ మ్యాచ్ భెల్‌తో ఆడనుంది.

# రైతులు ఆధైర్య పడోద్దు

### - ప్రభుత్వం ఆదుకుంటుంది

### - నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జడ్పీ చైర్‌పర్సన్ అరుణ



**కోనరావుపేట, ప్రభాతవార్త:** వానలతో నష్టపోయిన రైతులు ఆధైర్య పడోద్దనీ, ప్రభుత్వం ఆదుకుంటుందని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను క్షేత్ర స్థాయిలో ఆమె పరిశీలించి, రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెక్ డ్యాం వద్ద ఇసుక కొట్టుకుపోయి పంట పొలాలకు వరద వచ్చి, పొలాల్లో ఇసుక మెట్టలు పెట్టిందనీ, వాటిని వెంటనే తొలగించేలా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి తొలగించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పంటలు నష్టపోయిన వాటిని వెంటనే అంచనాలు వేసి, పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సర్పంచ్ మాట్ల అశోక్, నాయకులు రాఘవరెడ్డి, రాజేశం, దేవరాజు, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

# మెట్‌పల్లిలో ప్రారంభమైన అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలు



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండి పిల్లలకు క్రీడలపై దృష్టి పెట్టాలని పిల్లల వైద్య నిపుణులు డా. మారుతి రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కాగా వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులను డాక్టర్ మారుతిరెడ్డి పరిచయం చేసుకుని వారిని ప్రోత్సాహించారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదరి ్శ ఏలేటి ముత్తయ్యరెడ్డి పోటీలకు వచ్చిన విద్యార్థులకు పోటీల నిబంధనలను వివరించి ఇట్టి పోటీలలో గెలుపొందిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి సుంచు ఆశోక్, జిల్లా కోశాధికారి బైకానీ కొమురయ్య, వ్యాయమ ఉపాధ్యాయులు రాజేష్, కార్తీక్, అల్ రౌండర్ గంగాధర్, అజయ్, సంతోష్ పాల్గొన్నారు.

# వరద ముంపు భాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మంథని మండలంలోని వరద ముంపు భాదితులకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపెట్టాని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండంలోని చిన్నఓదాల, గోపాల్‌పూర్ గ్రామాల్లో వరద ముంపుతో దెబ్బతిన్న పంటపొలాలను మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డితో కలసి ఆయన పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మంథని ప్రాంత రైతుల నోట్లో ప్రభుత్వం మట్టి కొట్టిందన్నారు. ప్రాజెక్టులోమంథని ప్రాంతానికి ఎటువంటి మేలు జరుగకపోగా తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రతి వర్షాకాలంలో పంటమునిగి రైతులు రోడ్డున పడుతున్నారని ఆయన అన్నారు. వరదలతో నష్టపోయిన ప్రజలు, రైతుల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు ఏలాంటి ప్రకటన చేయలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్దమవుతామని అదేవిధంగా రానున్న రోజుల్లోప్రజలు తగిన విధంగా బుద్ధిచెపుతారని ఆయన అన్నారు. ఆయన వెంట అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, నాయకులు వీరబోయిన రాజేందర్, అలవేణి సమ్మయ్య, డీకొండ రవి, అల్లె రాజయ్య, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన కల్వర్టులు మర్మత్తులు చేయించాలి

### - జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గంలో బారీ వర్షాలతో దెబ్బదిన్న కల్వర్టులు, వంతెనలు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మర్మత్తులు చేయించాలని జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డిమాండు చేశారు. మండలంలోని లింగాపూర్, శాలపల్లి, నంచర్ల గ్రామాలలో వర్షాలతో దెబ్బదిన్న రోడ్లను, కల్వర్టులను, పంటలను స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలపల్లి గ్రామంలో కల్వర్టు తెగిపోవటంతో ఆ గ్రామ ప్రజలు పక్క గ్రామానకి వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. నంచర్ల గ్రామంలో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వం, స్థానిక మంత్రి స్పందించి త్వరితగతిన కల్వర్టులు, రోడ్లు మర్మత్తులు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, లింగాపూర్, నంచర్ల సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్, గోలి మహేంధర్ రెడ్డి, ఎంపిటీసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, సింగల్‌విండో డైరెక్టర్ మద్దెల సుధీర్, నాయకులు ఇప్ప గంగారెడ్డి, వేణు, సుంకె అంజయ్య, ఆడుప తిరుపతి, రమేష్, సుధాకర్, పచ్చిమట్ల మహేష్, పొన్నం మల్లేశం, వెంకట్, లచ్చయ్య, రాజేశం, రమేష్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం

- ప్రారంభించిన మేయర్ యాదగిరి సునీల్‌రావు





**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దోమలు పుట్ట కుండ, కుట్ట కుండ ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలు ప్రతి ఒక్కరు మీ ఇంట్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పిలుపునిచ్చారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో డివిజన్ల వారిగా 10 గంటలకు 10 నిమిషాలు డ్రై డే కార్యక్రమం ప్రారంభమైంది. కరీంనగర్ 33వ డివిజన్ భగత్ నగర్ ఆదివారం 10 గంటలకు 10 నిమిషాల కార్యక్రమాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు లాంచనంగా ప్రారంభించారు. డివిజన్‌లో పలు కాలనీలలో ఇంటింటికి తిరుగి, ఇంటి ఆవరణలో వర్షంతో నిండిన పూల కుండీలు, వాడని డబ్బాలు, టైర్లు, కూలర్లలో నీటిని తొలగించి డ్రైడే నిర్వహించారు. దోమల లార్వాలు పెరగకుండా తీస్కోవాల్సి న చర్యలపై ఇంటి యాజమానులకు, మహిళలకు సూచించి, 10 గంటల 10 నిమిషాల కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గత మూడు సంవత్సరాలుగా వర్షాకాలం సీజన్‌లో విషజ్వరాలు ప్రభలకుండా నగరపాలక సంస్థ ద్వారా 10 గంటల నిమిషాలకు డ్రైడేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ వారిగా కార్పొరేటర్లు, అధికారులు, పారిశుధ్య సిబ్బంది, కార్మికులతో కలిసి ప్రతి ఆదివారం డ్రైడే చేపట్టడం జరుగుతుందన్నారు. నగర వ్యాప్తంగా ప్రజలు ఎవరికి వారు తమ ఇంటి ఆవరణలో ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలపాటు టైమ్ కేటాయించుకొని డ్రైడే పాటించాలన్నారు. దోమలు పుట్ట కుండ, అవి కుట్ట కుండా ఉండాలంటే ప్రతి ఆదిఆరం డ్రైడేను ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలన్నారు. మీరు మీ ఇంట్లో డ్రై డే చేపట్టిన తర్వాతా ఒక సెల్ఫీ ఫోటోను దిగి మా నగరపాలక సంస్థ 9849906694 గల వాట్సాప్ నెంబర్‌కు పంపించాలన్నారు. మీరు ఫోటోలు పంపినట్లైతే నగర పాలక సంస్థ ప్రధాన కూడల్లో ఏర్పాటు చేసిన ప్రకటన స్క్రీన్‌లలో డిస్ ప్లే చేయడం జరుగుతుందని తెలిపారు. మీరు చేసిన డ్రైడే కార్యక్రమాన్ని మిగతా ప్రజలు ఆదర్శంగా తీస్కోని వారు కూడ పాటించేలా తోడ్పడుతుందని తెలిపారు. నగరంలో దోమల పెరగకుండా, విషజ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీస్కోవాలన్నారు. ప్రతి ఒక్క పౌరులు బాధ్యతగా మన ఇంటిని మనం శుభ్రంగా ఉంచుకొని దోమలు పెరగకుండా జ్వరాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది శ్యామ్, డివిజన్ వాసులు అనీల్, హామీద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అనడం విడ్డూరంగా ఉంది

- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి





**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ అద్దం తునక అయ్యిందని అనవసరంగా ప్రతి పక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మేయర్ సునీల్ రావు మాట్లాడడం విడ్డూరంగా ఉందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రేఎడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల నగరంలో చాలా ప్రాంతాలలో ఇండ్లలోకి నీళ్ల చేరాయని తెలిసి పరిశీలించి మీడియా ద్వారా తెలియజేస్తే కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని సునీల్‌రావు మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమస్యలు చెప్పుకున్నది కాంగ్రెస్ కార్యకర్తలు కాదని, స్థానిక ప్రజలని నరేందర్ రెడ్డి అన్నారు. కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగలేదని, కాంగ్రెస్ పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని అనడం సిగ్గు చేటన్నారని, రోడ్లు, భవనాల శాఖ ఈఈ ఇచ్చిన ప్రకటనలో రెండు మూడు సెంటి మీటర్లు మాత్రమే కుంగిందని, ఇది సహజమని, ఒక వర్షాకాలం పూర్తిగా చూసిన తర్వాత తారు వేస్తామి పేర్కొని ఎందుకు రాత్రికి రాత్రి మరమ్మతుల పనులు చేస్తున్నారని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి గంగుల కమలాకర్‌కు చిత్తశుద్ధి ఉంటే నాణ్యతపై నమ్మకం ఉంటే విజిలెన్స్ కు ఫిర్యాదు చేయమని డిమాండ్ చేస్తున్నామన్నారు. వాహనాలను ఎప్పటిలోగా అనుమతిస్తారో స్పష్టత ఇవ్వాలని, తాత్కాలిక మరమ్మతులు చేసి ఎన్నికల వరకు కేవలం చిన్న వాహనాలకు మాత్రమే అనుమతించి ప్రజల దృష్టి మళ్ళించాలని చూస్తున్నారని కోమటిరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఎండి.తాజ్, కొరివి అరుణ్‌కుమార్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దండి రవీందర్, కుర్ర పోచయ్య, ఎండి.చాంద్, దన్న సింగ్, షబానా మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రంగదాముని పల్లిలో బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లి గ్రామంలో బిఆర్‌ఎస్ గొల్లపల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు చెవుల రవీంధర్,యూత్ కన్వీనర్ రామ్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారాస యువజన విభాగ సమావేశం నిర్వహించారు.సమావేశంలో యూత్ మండల అధ్యక్షుడు చెవుల రవీంధర్ మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, సిసిరోడ్లు,కమ్యూనిటీ హాల్స్ గ్రామంలో పూర్తి అయ్యాయని పెద్ద మనుషులు చెబుతున్నారని,ఇప్పటి వరకు గ్రామానికి 5 సంవత్సరాల్లో రూ.5 కోట్లు నిధులు అబివృద్ధికి వచ్చాయని సర్పంచ్ హనుమంత్‌రెడ్డి,క్యాతం రవీంధర్‌రెడ్డి చెప్తున్నారని,తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయాలని అందరం కలిసికట్టుగా పనిచేసి,మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ కిష్టంపేట రామచందర్‌రెడ్డి,బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి,బిఆర్‌ఎస్‌వి మండల అధ్యక్షుడు ఆవారి చందు,యూత్ ఉపాధ్యాక్షులు కూన రాజేంధర్,మాటేటి



తిరుపతి,మిట్ట సురేష్,మండల యూత్ ముత్యాల స్వామి,గ్రామ సర్పంచ్ కొసన హనుమంత్‌రెడ్డి,జగిశెట్టి స్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు లింగన్న,యూత్ అధ్యక్షులు రాగర్ల మల్లేషం,స్వామి,యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా తాండ్ర సురేష్

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** రేషన్ డీలర్ల సంఘం సమావేశం ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తాండ్ర సురేష్,ఉపాధ్యక్షులుగా సర్దార్ శంకర్,రామన్న బోయిన మహేష్,ప్రధాన కార్యదర్శిగా నాగుల సదానందం,సహాయ కార్యదర్శిగా పెనుగొండ లక్ష్మణ్,కోశాధికారిగా ముదురుకోళ్ల కవిత సదానందంతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.




# మోడీ మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ శ్రేణులు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం కరీంనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ శ్రేణులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనక్ బాత్ ప్రోగ్రాంకి విశ్వవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తుందన్నారు. నెల చివరి ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసాదరమయ్యే మన్ కీ బాత్‌లో పలు అంశాలు, సమస్యలపై ప్రధాని మోడీ తన ఆలోచనలను ప్రజానీకంతో పంచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా కార్యదర్శి రామానుజాం, జిల్లా మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మరెడ్డి, పాదం శివారజ్, అవదుర్తి శ్రీనివాస్, జిల్లా నాయకులు పుప్పల రఘు, జిల్లా అధికార ప్రతినిధి ఒగిలే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా శనివారం లయన్ జిల్లా గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి వేడుకలకు హాజరై, కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పూర్వ కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలో వ్యాపించి ఉన్న 95 లయన్స్ క్లబ్బుల ద్వారా ఆయా ప్రాంతాల్లో బాబురావు జన్మదిన వేడుకలతో పాటు దాదాపు లక్ష మందికి ఉచితంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలో విస్తరించి ఉన్న 20 క్లబ్బులు దాదాపు 2000 మంది పేదలకు అన్నామృత వితరణ చేపట్టారని తెలిపారు. కరీంనగర్ బస్‌స్టాండ్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, అవసరార్థుల ఆకలిని తీర్చడం సంతోషదాయకమని అన్నారు. ఉప జిల్లా గవర్నర్ లయన్ ఎస్.కోదండరామ్, జిల్లా కెబినేట్ కార్యదర్శి మంద వెంకట రమణారెడ్డి, అదనపు కార్యదర్శి బుర్ర మధుసూదన్‌రెడ్డి, ఆర్‌సి జి.లక్ష్మయ్య, జెడ్‌సిలు రావికంటా కృష్ణ కిషోర్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీహరి రెడ్డి, జిల్లా అంజయ్య, సీతారంరెడ్డి, కోర్ టీం సభ్యులు కోమల్ల రాజెందర్‌రెడ్డి, ఇనుగుర్తి రమేష్, పాత శేఖర్ పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గొల్లపల్లి,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ స్కూల్‌లో 1989-90 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని,గత స్మృతులను నెమరు వేసుకొని ఆనందించారు.ఈ సందర్భంగా టీచర్స్ గా, అంగన్వాడీలో పనిచేస్తున్న వారిని,సర్పంచ్, ఎంపిటిసిలు, పనిచేస్తున్న వారిని సన్మానించారు. లింగారెడ్డి, తిరుపతి, అనంతరెడ్డి, శివరాజం, బుచ్చయ్య, చిలుకయ్య, సునీత, సుజాత పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది

**- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి**

**- చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడాలని చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం మల్యాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాను కప్పి స్వాగతించిన అనంతరం మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ, యువత కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని, అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలిం దని, భారీ వర్షాలు, వర దలతో ప్రజలు అల్లాడుతుంటే వారిని పట్టించుకున్న దాఖలాలు లేవని, చొప్పదండి నియోజక వర్గంలో రైతాంగం, ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం కాకుండా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆరు నూరైనా రాష్ట్రం లో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాలకు చెందిన కోరేపు వెంకటేష్, మేదరి శశి, నితిన్, గుర్రం సతీష్, నల్ల శ్రావణ్ లతో పాటు మల్యాల, రాంపూర్, మేడంపల్లి కి చెందిన సుమారు 80 మంది పార్టీలో చేరగా, వీరందరితో పాటు పార్టీ శ్రేణులు మల్యాల బ్లాక్ చౌరస్తా నుండి అంగన్ బజార్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల శాఖ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ చారి, పట్టణ అధ్యక్షులు వినయ్, ఎస్సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నాయకులు రామాంజనేయులు, ప్రవీణ్, హుస్సేన్, అల్లూరి రాజిరెడ్డి, మారంపల్లి గంగాధర్ పాల్గొన్నారు.





## మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

**- కొవ్వొత్తులతో నిరసన తెలిపిన పాస్టర్లు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



మణిపూర్ లో మహిళలపై జరిగిన సంఘటనను నిరసిస్తూ జమ్మికుంట పట్టణంలో బేతేస్తు చర్చి ఫాదర్ అశోక్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫాస్టర్ అశోక్ మాట్లాడుతూ.... మణిపూర్‌లో యావత్ సమాజం సిగ్గుపడేలా ముగ్గురు మహిళలను అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన జరిగి రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు దేశ ప్రధాని మోడీ స్పందించకపోవడం దోషులను శిక్షించకపోవడం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో హింసలు చెలరేగుతున్నా ప్రధాని పట్టించుకోకపోవడం తో హింసా ఖాండలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. దుండగులపై ప్రధాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై, ఈ హింసాఖాండలను కారణం ప్రధానే కారణమని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ స్పందించి దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ నియామకంపై హర్షం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల బిజెపి మండల అధ్యక్షులు రేకుపల్లి రవీంధర్‌రెడ్డి ఆదివారం బిజెపి నాయకులతో కలిసి మాట్లాడుతూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కరీం నగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నియామకం పట్ల హర్షం వెలుబుస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సాధరణ కార్యకర్త నుండి జాతీయ స్థాయికి ఎదుగుతూ పార్టీ జాతీయ కమిటీలో కీలక పదవి రావడం పట్ల కార్యకర్తలకు స్పూర్తిదాయకమని అభినందనీయం అన్నారు.పార్టీలో కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఉన్నత పదువులు లభిస్తాయని అనడానికి బండి సంజయ్ ఒక ఉదాహరణ అని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తారని ఆకాంక్షించారు.వారి వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నేటి ఆర్యవైశ్య నిరసన దీక్షను విజయవంతం చేయాలి

**-ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చంద రాజు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



నేడు కరీంనగర్ పట్టణంలోని టవర్ సర్కిల్ లో నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నిరసన దీక్షను ఆర్యవైశ్య కుల బాంధవులు పాల్గొని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చంద రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైద్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం పలుమార్లు హామీ ఇచ్చినప్పటికి నేటి వరకు కార్పొరేషన్ ఏర్పాటు దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వైశ్యులు ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వైశ్యులను, నిరుపేద మధ్య తరగతి కుటంబీకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ కరీంనగర్ పట్టణంలోని టవర్ సర్కిల్‌లో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం జిల్లా యువజన సంఘం జిల్లా మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైశ్యులు నిరసన దీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చంద రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల ధర్మారం గ్రామంలో ఆదివారం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి,18 లక్షలతో నిర్మించిన నూతన ప్యాక్స్ గోదాంను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,రైతుబంధు మండల కన్వీనర్ నక్క రవీంధర్‌రెడ్డి,సర్పంచ్లు బుర్ర సత్యనారాయణగౌడ్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చెరుకు జాన్,ఉప సర్పంచ్ గంగాధర్,మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్లు,నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న జిల్లా జడ్జీ, ఆర్‌డివో

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం జగిత్యాల జిల్లా కోర్టు జడ్జీ నీలిమ నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగిత్యాల ఆర్‌డివో నరసింహమూర్తి లు వేరువేరుగా వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధీలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, స్వామి, ఆలయ సూపరిండెంట్ సునీల్ అధికారులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ అని ఈత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఒల్లాల సాంబయ్య అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం పీరీలను ఊరేగించి అత్యంత భక్తి శ్రద్ధలతో పీరీల నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుల, మత వర్గ భేదం లేకుండా గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో పీరీలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులతో పాటు కుల, మతాలకతీతంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో బిఎస్‌పి పార్టీకి చెందిన యువకులు ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులకు ఎమ్మెల్యే రవి శంకర్ పార్టీనా కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ..... సిఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో పాటు చొప్పదండి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా బలవంతపూర్, కొత్తపల్లి గ్రామాలకు చెందిన జోగు మైపాల్, మల్లేశం, ప్రశాంత్, ఇబ్రహీం, వినోద్, సునీల్, అంజి కుమార్, షేక్, మధు, ఇస్మాయిల్, అస్సలాం, చరణ్, రంజీత్ కుమార్, అనిల్, అశోక్, రిస్వాంత్, మన్సూర్ లు పార్టీలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు తైదల గణేష్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు

- పోస్ట్ చేసిన వ్యక్తితోపాటు గ్రూప్ అడ్మిన్‌పై కూడా కేసు
- సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం
- గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు



ముత్తారం, ప్రభాతవార్త.

సోషల్ మీడియా వేదికగా ఎవరైనా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు హెచ్చరించారు. ఆదివారం ముత్తారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా వేదికగా విమర్శలు, అసత్యపు ప్రచారాలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని అన్నారు. అంతేగాకుండా రెండు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని, దీని వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశాలున్నాయని అన్నారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని, ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, పోస్టులు పోస్టులు పెట్టిన పోస్టులు పెట్టిన వ్యక్తితోపాటు ఆ గ్రూప్ అడ్మిన్‌పై కూడా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అవసరమైతే వారిపై కేసు కూడా నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరి అవగాహన అవసరమని, సైబర్ నేరాలు జరిగే తీరును మనం అర్థం చేసుకున్నప్పుడే వాటి భారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన సూచించారు. అసాంఘిక కార్యకాలపాలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని, ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఆయనతోపాటు మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు ఉన్నారు.

# 12వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- గెలుపే లక్ష్యంగా ముందుకు పోదాం
- కండువాలు కప్పి ఆహ్వానించిన రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్‌లోని టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ, భాజాపాకు చెందిన పార్టీల నుంచి వందలాది మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రానున్న కాలంలో రామగుండం నుంచి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా స్థానిక 12వ డివిజన్ పరిధిలోని గోదావరిఖని విఠల్ నగర్ ప్రాంత వాసులు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుంట సది ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి పైగా పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం నియోజక వర్గంలో అవినీతిమయమైన బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయి, తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రామగుండంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి ప్రతీ ఒక్కరూ కీషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, గట్ల రమేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బిసి సెల్, మైనారిటీ, మహిళ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులతోపాటు సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.





## ముత్తారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన గోదావరిఖని ఎసిపి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం పోలీస్ స్టేషన్‌ను గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు ఆదివారం తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరాలను ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా మొక్కలను విరివిగా పెంచాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది వివరాలను, విధులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను ఆయన పరిశీలించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్‌లోని గదులను క్షుణ్ణంగా పరిశీలించి, పోలీసులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో కొంత సేపు మాట్లాడారు. ఎసిపి వెంట మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా, రాస్తారోకో

చందుర్తి, ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించచాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న దీక్షలు ఆదివారంతో 25వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, అర్హులైన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, గత 25 రోజులుగా సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని, తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలను కొనసాగిస్తామని తెలిపారు. ఎస్ఐ అశోక్ ఆందోళనను విరమింప చేయించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి అధ్యక్షులు మామిడి నరేష్, ఉపాధ్యక్షులు వాసం కిరణ్ కుమార్, పోతు రాజేశం, ఇల్లందుల తిరుపతి, గంధం ప్రదీప్, కొమ్ము చరణ్, గంగజల, లచ్చవ్వ, లలిత, లక్ష్మి, పోచమ్మ, రాము, లత తదితరులున్నారు.

## నిరుపేదకు నిత్యవసర వస్తువుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చందుర్తి మండల కేంద్రానికి చెందిన నక్క పోచవ్వ అనే వృద్ధురాలి ఇల్లు కూలిపోగా, ఈ విషయం తెలుసుకున్న మన ఆపద్బాంధవు ఫౌండేషన్ సభ్యులు నిరుపేద వృద్ధురాలికి 25 కిలోల బియ్యం నెలకు సరిపడా 14 రకాల నిత్యవసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ బాధ్యులు సతీష్, తిరుపతి, చందుర్తి ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, నాయకులు సిరికొండ శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని రేనే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఎండి.హఫీజుద్దీన్ కుమారుడు అజారుద్దీన్‌ను రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడుకోరుకంటి చందర్ ఆదివారం పరామర్శించారు. డాక్టర్ బంగారి స్వామితో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అజారుద్దీన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో ఎమ్మెల్యే మాట్లాడారు.

## వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలి

చందుర్తి, ప్రభాతవార్త.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చందుర్తి మండలంలో దెబ్బ తిన్న రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలంలోని ఎన్గల్ గ్రామంలో భారీ వర్షానికి కొట్టుకుపోయిన రహదారిని స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలకు చందుర్తి మండలంలో దెబ్బతిన్న ఎన్గల్, సనుగుల, జోగాపూర్, బండపల్లి రహదారుల మరమ్మత్తులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని అన్నారు. గత సంవత్సరం కురిసిన ఈ రహదారులు దెబ్బ తినగా, తాత్కలికంగా మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకున్నారని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో వర్షాలు పడ్డ మరుసటి రోజే యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి పనులు చేపట్టే వారని, ఇప్పుడు వారం రోజులైనా పనులు ప్రారంభం కావడం లేదని అన్నారు. బంగారు తెలంగాణలో నిధుల కొరత నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, మాజీ ఉప సర్పంచ్ గసిగంటి ప్రభాకర్, నాయకులు విజయేందర్, ప్రణయ్, వసంత్ కుమార్, ధర్మపురి శ్రీనివాస్, సంతపూరి బాలక్రిష్ణా రెడ్డి, బోరుగాయ రెడ్డి తదితరులున్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా తాటి మల్లిఖార్జున్

### హర్షం వ్యక్తం చేసిన నాగెపల్లి ప్రజలు

రామగిరి-ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్ గా రామగిరి మండలం నాగెపల్లి గ్రామానికి చెందిన తాటి మల్లిఖార్జున్ ను నియమిస్తున్నట్లు ప్రభుత్వ కార్యదర్శి అరవింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సెక్రటేరియట్ లో విధులు నిర్వహిస్తు పదోన్నతి పొందిన తాటి మల్లిఖార్జున్ ను సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేయడంతో రామగిరి మండలంలోని నాగెపలి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలువూరికి ఆదర్శంగా నిలుస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి నాగెపల్లి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈసంధర్భంగా గ్రామ ప్రజలు కోరారు.

## 41వ డివిజన్‌లో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 41వ డివిజన్‌లో డాబర్ రమేష్ ఆధ్వర్యంలో డివిజన్ పెద్దల సమావేశం ఆదివారం జరిగింది. రానున్న ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పూర్తిగా మద్దతు తెలిపేందుకు వారుసమావేశం అయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, ఎం.రవికుమార్, డివిజన్ కార్పొరేటర్ గాదం విజయానంద్, అజయ్, పెద్దలు శ్రీనివాస్, రవి, సత్యనారాయణ తదితరులున్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెతో పడకేసిన పారిశుద్ధ్యం

**-పలు గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే -వ్యాధులు ప్రభలే ప్రమాధముందని పజలు భయందోళన**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెతో పారిశుద్ధ్యం పడకేసింది. గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తుంది. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు 25 రోజులుగా సమ్మె నిర్వహిస్తుండడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలో ఒక్క రోజు విధులకు రాకపోతేనే ఎక్కడి చెత్త అక్కడే వుండి కంపు కొట్టే పరిస్థితి నెలకొనివుండగా, మూడు వారాలుగా కార్మికులు నిరవధిక సమ్మెతో గ్రామాల్లోని పారిశుద్ధ్య పరిస్థితి దయనీయంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడితో పాటు పలు వార్డులలో చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. వారం రోజులుగా ఎడతెరపి లేకుండా భారి వర్షాలు కురుస్తుండి,మరోవైపు గ్రామాల్లో పేరుకపోయిన చెత్త చేదారంతో సీజన్ వ్యాదులు ప్రభలే ప్రమాధముందని ప్రజలు భయందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్మికుల సమ్మెతో అధికార యంత్రాంగం పత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన దాఖలాలు కనిపించడంలేదు. భారి వర్షాలతో గ్రామాల్లో సీజన్ వ్యాదులు ప్రభలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశిస్తుండగా, గ్రామాల్లో పేరుకపోయిన పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకున్న సందర్భాలు మాత్రం కనిపించడంలేదు. ఇకపోతే పలు గ్రామాల్లోని పంచాయతీల విషయానికి వస్తే పంచాయతీలకు రావల్సిన బిల్లులు సకాలంలో రాక, గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయడానికే డబ్బులు లేకుండా ఉండి, ప్రవేట్ కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించలేని పరిస్థితిలో ఆయా పంచాయతీలు ఉన్నట్లు తెలుస్తుంది. పారిశుద్ధ్యం ఇలాగే పేరుకపోయిన పక్షంలో గ్రామాలు కంపు కొట్టి వ్యాదులు ప్రభలే ప్రమాధముందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన అధికార యంత్రాంగం గ్రామాల్లో పేరుకపోయిన పారిశుద్ధ్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి పూజలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఊషన్నపల్లి గ్రామంలో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో ఆగస్టు ఒకటో తారీఖున తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి పూజలు ఉన్నట్లు తిరుమల తిరుపతి కార్యక్రమ నిర్వాహకులు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,ఎంపీటీసీ కదురు మానస సతీష్ పాల్గొని మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం మన గ్రామంలో జరగడం మన అదృష్టమని దీనిని గ్రామాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఉదయం 9.30 కు పూజ జరుగునని ఆలయ పూజారి నిట్టూరి అంబరీష్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడిద రామన్న,ఆలయ కోశాధికారి ముస్కు సతీష్,ముస్కు మల్లారెడ్డి,



అనుముల రాజిరెడ్డి,ముస్కు తిరుపతి,ముస్కు రవి,ఆవుల రామన్న,ముస్కు అనుముల సుధా రాణి, సునీత, విజయ, భారత్,పద్మ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందించిన మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్ రావు,జిల్లా పరి షత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్యలు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండలంలోని 17 మంది వివిధ రోగాల బారిన పడిన కుటుంబాలకు 5 లక్షల 46 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యాలతో ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగ్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, నాయకులు మహేందర్,సమ్మయ్య,వీరేశములతో పాటు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ స్టూడియో సెక్టార్ కౌన్సిల్ కార్యదర్శిగా తాత రవి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



తెలుగు ఫిలిం ఆఫ్ కామర్స్ స్టూడియో సెక్టార్ కౌన్సిల్ కార్యదర్శులు తాత రవి ఎన్నిక పట్ల మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఆదివారం వానసంచ పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాత రవియాదవ్,సోమవారం జరిగిన ఎన్నికల్లో తన విజయానికి సహకరించిన కోడి రామకృష్ణ,పాలడుగు విశ్వనాథ్‌రావు,పి.కళ్యాణ్,ప్రసన్నలకు తాత రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి బిజెపి మండల

## వీణవంక ఎస్ఐ ని సన్మానించిన మాల హక్కుల నేతలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల నూతన ఎస్ఐ ఎండి ఆసిఫ్ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా ఆదివారం వీణవంక మండల మాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తప్పెట రమేష్, మండల మాల సంఘం అధ్యక్షులు పోతుల సురేష్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య, అధ్యక్షుడు సదానందం, రెడ్డిపల్లి నేత శ్రీనివాస్‌లు కలిసి ఘనంగా సన్మానించారు.

## కమ్యూనిటి భవన నిర్మాణాలకు రూ. 12 లక్షల మంజూరు

మల్యాల, ప్రభాత వార్త:




మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు గాను ప్రభుత్వం రూ. 12 లక్షల నిధులు మంజూరు చేసింది. ఇందులో మున్నూరు కాపు సంఘం, ముదిరాజ్ సంఘం, ఎస్సి(మాల) కమ్యూనిటి భవన నిర్మాణాలకు గాను ఒక్కొక్క భవనానికి రూ. 4 లక్షల చొప్పున మంజూరైనట్లు ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ఆదివారం సంబంధిత ప్రొసిడింగ్ ప్రతులను ఆయా సంఘాల నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగ మహేశ్వరి, మాజీ సర్పంచ్ రౌతు రవి వర్మ, జనుప హనుమాన్లు, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ గ్రామానికి చెందిన బొట్ల పోచయ్య, దుబ్బాసి మల్లేశం, మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన కున కనకయ్య వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొల్లం వెంకటస్వామి, బొల్లం శ్రీనివాస్, బొల్లం నారాయణ, తజోదిన్, జాగిరి రమేష్‌గౌడ్, నడిగోట్టు క్రాంతి, కున శంకర్, నారాయణ, శ్యాంఉదయ్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులధర్నా..రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా గంభీరావుపేట మండల పంచాయతీ కార్మికులు ఆదివారం గంభీరావుపేల మండల కేంద్రంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై భైఠాయించారు. 25 రోజుల నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఇప్పటికైన కార్మికులను ఆదుకుని న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని కోరారు. కార్మికులకు మద్దతుగా మండల వికలాంగుల పోరాట, బీడీ సంఘం నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, వీరబత్తిని మల్లేశలతో పాటు, కార్మికులు షాదుల్, అంజయ్య, భిక్షపతి, స్వామి, బాలనర్సు, రాజు, భాస్కర్, రాములు, రాధవ్వ, సకులవ్వ, మషేష్, ప్రశాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ గ్రామశాఖ అధ్యక్షుడిగా గర్రెపల్లి సురేందర్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన గర్రెపల్లి సురేందర్‌ను విశ్వ బ్రాహ్మణ గ్రామశాఖ అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. ఆదివారం సుల్తాన్‌పూర్ లో సమావేశమైన కులస్థులు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా సిరికొండ రమేష్,ప్రధాన కార్యదర్శిగా శివపల్లి లక్ష్మీనారాయణ,కోశాధికారిగా సిరికొండ ప్రసాద్,ఉపాధ్యక్షులుగా చెల్లాజి రంగయ్య,కార్యదర్శిగా శివపల్లి వెంకటేశ్వర్లు,బెజ్జంకి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా తాటికొండ సతీష్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గర్రెపల్లి సురేందర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులను పాలకవర్గాలు ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయన్నారు. విశ్వబ్రాహ్మణులు సామాజికంగా రాజకీయంగా రాణించేందుకు తన వంతు కృషి చేస్తాను అన్నారు. గ్రామంలో బ్రహ్మంగారి గుడి పోచమ్మ గుడి నిర్మించేందుకు కార్యవర్గానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో అధ్యక్షుడు ఎన్నుకున్న విశ్వబ్రాహ్మణులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ న్యాయమూర్తి అరెస్ట్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణానికి చెందిన నామాల నరేందర్ నకిలీ ఐడీ కార్డుతో హైకోర్టు న్యాయమూర్తిగా పరిచయం చేసుకుని మోసాలకు పాల్పడుతూ ఉప్పల్ పోలీసులకు చిక్కాడు. 2016లో బొలేరో వాహనంలో తిరుగుతూ ఎస్ఐగా పరిచయం చేసుకొని బెదిరింపులకు పాల్పడుతూ ఉండగా 2016లో వేములవాడ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తొమ్మిది కేసుల్లో నిందితుడిగా ఉన్న నరేందర్ కొత్తగా న్యాయమూర్తిగా అవతారం ఎత్తి అడ్డంగా దొరికిపోయాడు.

# బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్**

కట్టంగూర్, జూలై 30, ప్రభాతవార్త



చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కట్టంగూర్ మండలకేంద్రంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా ఎస్‌సి,ఎస్‌టి, బిసిలకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని, దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గవర్నమెంట్ సంస్థల్లో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని, బడ్జెట్లో బీసీలకు 5లక్షల కోట్లు కేటాయించాలన్నారు. బీసీలంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి. ఈప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు ఆరు శాతం కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. బీసీల మీద ఏమాత్రం ప్రేమ ఉన్న తక్షణమే ఇప్పుడు నడుస్తున్నటువంటి పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లుని పెట్టి ఆమోదించి బీసీలకు వచ్చే సాధారణ ఎలక్షన్లలో బీసీలకు కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మలగోటి శివకుమార్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగు నరేష్‌గౌడ్, కొంపెల్లి రామన్నగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి,ఎరుకల లక్ష్మణ్‌గౌడ్,పోగుల రాజు, నవీన్, శంకర్, ఎల్లయ్య,సైదులు,సాయి, గిరి, మహేష్, హరీష్‌నంద పాల్గొన్నారు.

## గౌడ కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తా

**సంజయ్‌దాస్‌గౌడ్**

చిట్యాల, జూలై 30 ప్రభాతవార్త



గౌడ కుటుంబ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని గౌడ సంఘం మండల అధ్యక్షుడు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన చిట్యాల పట్టణ గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌడ కుటుంబాల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, గౌడ కుటుంబ సభ్యులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. చిట్యాలలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు రూ. 50 వేలు, దేవాలయ ప్రాంగణంలో రేకుల షెడ్డు నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ధర్మభిక్షం విగ్రహానికి మారగోని ఆంజనేయులు బ్రదర్స్, మారగోని శ్రావణ్ రూ. 50 వేలు విరాళం ప్రకటించగా ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం అందజేశారు. అనంతరం పాత చిట్యాల గౌడ సంఘం కార్యవర్గాన్ని కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ రద్దు చేసి నూతన అడహక్ కార్యవర్గాన్ని ప్రకటించారు. సభ్యులుగా మారగోని ఆంజనేయులుగౌడ్, రేగులగడ్డ నర్సింహగౌడ్, పెద్దగోని మల్లయ్యగౌడ్, మేకల శివగౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, పల్లె శ్రీధర్‌గౌడ్, కూనూరు అంజయ్యగౌడ్, కూనూరు భిక్షంగౌడ్, మేకల అంజన్‌కుమార్‌గౌడ్, పబ్బతి సత్యనారాయణగౌడ్, మేకల సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి. నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు

సూర్యాపేట కల్చరల్, జూలై 30 ప్రభాతవార్త




ప్రముఖ కవి, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జ్ఞాన సరస్వతి సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బాలభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత విభావరి నిర్వహించారు. సూపరింటెండెంట్ బి. రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, డిఎస్పీ నాగభూషణం, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ సి. నారాయణరెడ్డి తెలుగు భాషను, యాస, ప్రాస నేర్పడంతో పాటు సాహిత్యపు వెలుగులను తన విశ్వంభర రచనల ద్వారా విశ్వవ్యాప్తం చేసి సుప్రసిద్ధ కవిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. అనంతరం పలువురు సినారె సినీ గేయాలను ఆలపించి ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీరాములు, గుండా రమేష్, అబ్రహాం, సరిత, రోజాదేవి, సైదులు, పల్లె కిషోర్, చింతలపాటి చిన శ్రీరాములు, ధైద వెంకన్న, హమీద్‌ఖాన్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పలువురు నాయకులు సి. నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## షేక్ రఫీ మృతితో డిండిలో విషాదఛాయలు

డిండి,జూలై 30, ప్రభాతవార్త

డిండి మండలకేంద్రానికి చెందిన బిఆర్‌ఎస్ మైనార్టీ పట్టణశాఖ అధ్యక్షులు షేక్ రఫీ(42) ఆదివారం గుండెపోటుతో మృతిచెందడంతో డిండిలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా షేక్ రఫీ బిఆర్‌ఎస్‌లో మంచి చురుకుగా ఉండటంతోపాటు అందరితో కలగొలుపుగా ఉండేవాడు. ఆయన మృతిపట్ల డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసి బూపిపాక వెంకటయ్య, ఉపసర్పంచి నూకం వెంకటేశం, పట్టణశాఖ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్,మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎం.ఎ.ఖలీమ్, నాయకులు బాధమోని శ్రీనివాస్‌గౌడ్, మహ్మద్ రషీద్, బొల్లె శైలేష్, ఎం.ఎ.ఖాదర్, తండు చంద్రయ్య,ముడావత్ రవి,అబ్దుల్ ఖయ్యూమ్, పీర్ మహ్మద్, మహ్మద్ అబ్దుల్లా, షేక్ చాంద్‌పాషా, మహ్మద్ బాసిత్, మహ్మద్ ఆయూబ్, నూనె జనార్ధన్, షేక్ నసీర్, షేక్ ఉమర్, నిరంజన్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఉత్తేజపరిచే మన్‌కీ బాత్

చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన మన్‌కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజలను ఉత్తేజ పరు స్తుందని బిజెపి 62వ బూత్ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ నార్సింగ్ వెంకటేష్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆయన నివాసంలో ఆదివారం మన్ కీ బాత్ కార్య క్రమాన్ని బిజెపి నాయకులతో కలిసి వీక్షించారు. అనంతరం వెంకటేశం మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమం చాలా గొప్పదని, వివిధ రాష్ట్రాల ప్రజలు వేర్వేరు అంశాలపై వారి అనుమానాలను, సూచనలను ప్రధానితో పంచుకుంటారన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అచ్చిన వెంకటేశం, బొబ్బల కృష్ణారెడ్డి, వైష్ణవి, శిల్ప, అనూష, పూజ, తేజ తదితరులు పాల్గొన్నారు.

## పన్నెండేళ్లకు కలుసుకుని.... ఆప్యాయంగా పలకరించుకుని

చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు నార్కెట్ పల్లిలోని వివేరా హోటల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారంతా ఒకే దగ్గరికి చేరి ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బాల్య స్నేహితుల కలయికతో ఆనందంగా ఉన్నారు. ఒకరికొకరు స్వీయ చిత్రాలు తీసుకుని ఆట పాటలతో రోజంతా సందడిగా గడిపారు. సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం జ్ఞాపికలు ఒకరికొకరు అందజేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాల మౌనిక, మట్టిపల్లి జ్యోతి, నర్ర వనజ, దండ దివ్య, సాగర్ల రాధిక, నందిపాటి మౌనిక, పల్లపు మంజుల, అంజనపల్లి రజని, మేడి హరికృష్ణ, నర్ర సంతోష్‌రెడ్డి, మట్టిపల్లి లింగస్వామి, జాల రాజు, శివ, సంకు చరణ్, చిన్నపాక వెంకన్న, జాల శ్రీశైలం, దూదిగామ ప్రకాష్, ఎం. సైదులు, సిరిబోయిన రవికిరణ్, సాయికుమార్, దూదిగామ శివ పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ గ్రామ సందర్శన

కట్టంగూర్, జూలై 30, ప్రభాతవార్త



పాఠశాలల్లో 30మంది విద్యార్థుల కన్నా తక్కువ మంది విద్యార్థులున్నారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మూసి వేయాలని అధికారులు ఆదేశించిన నేపథ్యంలో ఆదివారం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పరడ గ్రామాన్ని సందర్శించింది. గ్రామ సర్పంచి పుట్ట స్వజనావెంకట్‌రెడ్డి,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దడిపెల్లి జానయ్యతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ విద్యనందించే బాధ్యత నుంచి నుండి తప్పుకుని విద్యను ప్రయివేట్‌రంగానికి అప్పజెప్పాలని చూస్తుందన్నారు. అందువల్లనే పరిధి దాటి గ్రామగ్రామానికి ప్రయివేట్ పాఠశాలల బస్సులు వచ్చి విద్యార్థులను తరలిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మూతపడిన తర్వాత ప్రయివేట్ పాఠశాలలు ఇబ్బడిముబ్బడిగా ఫీజులను పెంచితే తీవ్రంగా ఇబ్బంది పడేది హరిజన,గిరిజన,బడుగు,బలహీనవర్గాల పిల్లలేనన్నారు.ప్రతి తల్లిదండ్రి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని వాటిని బలోపేతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ ఖరీద్‌మియా, పి.వెంకులు,కట్టంగూర్ మండలశాఖ బాధ్యులు ఇమ్మడి జగతి, పిడిఎస్‌యు బాధ్యులు చారి,ఎఐఎస్‌ఎఫ్ జిల్లా శాఖ బాధ్యులు మురళి, ఉపాధ్యాయులు నర్సయ్య, మాజీ సర్పంచి టేకుల శ్రీను,జిడిపెల్లి ఉపేందర్‌రెడ్డి,పరడ శ్రీను, మణికంఠ, రత్నం జగదీష్,రత్నం,చక్రి,కొండ విష్ణు,కల్యాణి,మౌనిక పాల్గొన్నారు.

## జనసేన మండల పార్టీ అధ్యక్షులుగా బండారు వెంకన్న

కట్టంగూర్, జూలై 30, ప్రభాతవార్త



మండలంలోని పామన్‌గుండ్ల గ్రామానికి చెందిన బండారు వెంకన్న జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం కట్టంగూరులో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో నకిరేకల్ జనసేన పార్టీ ఇన్‌చార్జి చెరుకుపల్లి రామలింగం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధి కోసం సామాజిక సేవ లక్ష్యంగా కార్యచరణ ఉంటుందన్నారు.సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేయడం లక్ష్యంగా జనసేన ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో పుచ్చకాయల మణికుమార్‌రెడ్డి,వంతంగి శ్రీకాంత్, గుండాల ప్రశాంత్, గుండాల పురుషోత్తం,బండారు లింగస్వామి,పెద్దపార్టీ ఉదయ్,వంతంగి ఉదయ్, పాశం రాజు, బండారు కిరణ్, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

డిండి, జూలై, 30 ప్రభాతవార్త

మండలకేంద్రమైన డిండి(గుండ్లపల్లి)లోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు 1977-1978 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన వారు ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం ఘనం జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సన్మానించి ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ దాదాపు సంవత్సరాల తర్వాత పదో తరగతి బ్యాచ్ మళ్ళీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా వారు డిండి ఉన్నతపాఠశాలకు చెందిన సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకోవాలని తీర్మానించారు. పాఠశాలలో మంచినీటి వసతితోపాటు, గ్రామంలో వృద్ధాశ్రమము ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు నగదు అందజేత

చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సామ యాదిరెడ్డి, సుంకరి యాదమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతి చెందిన ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పంపించిన రూ. 20 వేల నగదును ట్రస్టు సభ్యులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, దోటి భిక్షం, ఎండి బషీర్, పోలగోని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో గాయపడ్డ సూరయ్యపల్లి మాజీ ఎంపిటిసి

మంథని - ప్రభాతవార్త

మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి భీముని వెంకటస్వామి ఆదివారం ఉదయం అడవిపంది దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. తన వ్యవసాయ పొలంవద్ద పనుల నిమిత్తం వెళ్లగా చెట్లపొదల నుండి ఒక్కసారిగా అడవిపంది వెంకటస్వామిపైకి వచ్చి దాడిచేసింది. గట్టిగా అరవటంతో అడవిపంది పారిపోయింది.కాగా వెంకటస్వామికి చేతిపైన బలమైన గాయమైంది. వెంటనే అక్కడున్న వారు అతనిని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మంథని



ప్రభుత్వ ఆసుపత్రిలో వెంకటస్వామిని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పరామర్శించారు.

# బహుజన ఐక్యసంఘం జెండాను ఆవిష్కరించిన ఆర్.కృష్ణయ్య

కమాన్‌పూర్-ప్రభాతవార్త

అట్టడుగు వర్గాల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా అందరిని ఏకం చేసి రాజ్యాధికారం వైపు నడిపించడానికి ఏర్పాటు చేసిన బహుజన ఐక్యసంఘం(బీసి,ఎస్సి,ఎస్టీ,మైనారిటి)జెండాను మరియు బ్రోచర్ ను బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని బహుజన ఐక్యసంఘం అధ్యక్షులు భూపెల్లి రాజు ఒక ప్రకటలో తెలిపారు.ఆదేవిధంగా ముదిరాజ్ సంఘాల జాతీయ నాయకులు అంబర్పేట్ శంకర్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కల్వడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వారు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తు ఆశీర్వదించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యసంఘం



కార్యనిర్వాహణ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి కొండ రవిందర్,ట్రెజరర్ ఐట్ల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన కల్వర్టులకు మరమ్మతులు చేపట్టాలి..

కోనరావుపేట,ప్రభాతవార్త

వరద ఉధృతితో కొట్టుకుపోయిన మండలంలోని కల్వర్టులను,కాజ్‌వేలకు వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం కోనరావుపేట మండలంలోని సిరిసిల్ల–నిమ్మపల్లి ప్రధాన రహదారి కొండాపూర్ స్టేజ్ వద్ద తెగిపోయిన కల్వర్టును ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత యేడాది వాన కాలంలో కొట్టుకుపోయిన కల్వర్టులు, కాజ్‌వేలకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. తిరిగి వానకాలంలో వరద తాకడికి మళ్లీ పెంటి వాగు వద్ద కల్వర్టు కొట్టుకుపోయిందన్నారు. మండలంలోని అన్ని కాజ్‌వేలు, కల్వర్టుల దుస్థితి ఇలానే ఉందన్నారు. వీటి స్థానంలో శాశ్వతంగా ఉండేలా వంతెన నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వానలతో నష్టపోయిన ప్రజలకు, రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి,ఆదుకోవాలన్నారు. ప్రధాన రహదారి పరిస్థితి ఇలా ఉంటే మిగితా రోడ్డుల పరిస్థితి ఎలా ఉంటుందోనని అన్నారు. ఇప్పటకైనా శాశ్వతంగా వంతెనల నిర్మాణాలను చేపట్టి, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం వాటిల్లకుండా పకడ్బందీ చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,రుక్మిణి,గోపాల్, తాళ్లపల్లి ప్రభాకర్‌తో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంరెడ్డి అశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 30 ప్రభాతవార్త

గట్టికొప్పుల రాంరెడ్డి అశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో రాంరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంరెడ్డి పేదల కోసం పలు పోరాటాలు చేశారని, 30 ఏళ్ళు పాటు సర్పంచ్‌గా, సిపిఎం డివిజన్, రైతు సంఘం జిల్లా నాయకుడుగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రవినాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, ఉపసర్పంచ్ సైదమ్మ,



నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసిని బలోపేతం చేయాలి: జిల్లా కార్యదర్శి సత్యం

మిర్యాలగూడ క్రైం, జూలై 30 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసి పట్ల అనుసరిస్తున్న నిర్ణయాల పట్ల ఆర్టీసి మనగడ ప్రమాదకరంగా మారుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసి కార్మికుల స్థితిగతులపై దశాబ్ది ఉత్సవ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఆర్టీసిని బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర అవిర్భావంలో ఆర్టీసి కార్మికుల పోరాట ముఖ్య భూమిక పోషించిందని, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం చేస్తున్న భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసి బలోపేతం పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఆర్టీసి కార్మికుల పేస్కేల్ సహా ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిని అన్ని గ్రామాలకు విస్తరింప చేయాలని, ఆర్టీసిలో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సాహించొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆర్టీసి



ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కెవిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి సయీద్, లింగానాయక్, గోపి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జావిద్,భరత్, కిరణ్, వెంకన్న, సామేలు, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# నాగారం గ్రామ మహిళకు ఎల్ఓసి అందజేత

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన పి.మల్లేశ్వరి అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ నిమిత్తం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును సంప్రదించగా రూ.1లక్ష ఎల్ఓసి ద్వార మంజూరు చేయగా ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే సహాయకుడు అందించారు. మల్లేశ్వరి కాలుకు శస్త్ర చికిత్స కోసం ఎల్ఓసికి ధరఖాస్తు చేసుకోగా సిఎంఆర్ఎఫ్ లో భాగంగా ఎల్ఓసిని అందించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ శ్రేణులు

కమాన్‌పూర్-ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టి యూత్ నాయకుడు సిరవేణి వేణు తండ్రి సిరవేణి రాజయ్య ఇటీవలె మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం రోజు కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ శ్రేణులు పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు,వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి.కిషన్‌రెడ్డి,ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి,గ్రామశాఖ అధ్యక్షుడు దండె కిషన్,నాయకులు రవి,సది,గట్టయ్య,రమేష్,ఠాగూర్,ఓదెలు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శీతల పండుగ

మిర్యాలగూడ రూరల్, జూలై 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతుతండాలో ఆదివారం శీతల పండుగను వైభవంగా జరుపుకున్నారు. మహిళలు శీతల దేవతలైన 7గురు దేవతలను ప్రత్యేకంగా తయారు చేసి నైవేద్యం సమర్పించారు. వర్షం భాగ కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని దేవతలను వేడుకున్నారు. పురాతన కాలం నుండి వస్తున్న ఆచారం ప్రకారం వ్యవసాయ పనుల కంటే ముందు పండుగను జరుపుకొని ఆనందించారు. ఈ సందర్భంగా మహిళలు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

పెన్‌పహాడ్, జూలై 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో ఇటీవల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముఖంపై మసి పూసి అవమానపర్చిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని గ్రామంలో ఆదివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇకపై ఎక్కడ అంబేద్కర్ విగ్రహాలను అవమానపర్చినా, హేళన చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇక ముందు ఎక్కడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాలని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో అంబేద్కర్ ముఖంపై మసి పూసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ లేకపోతే ఇలాంటి నిరసన కార్యక్రమాలను ముందుముందు మరెన్నో చేపడతామని దోషులను పట్టుకుని శిక్షించే వరకు నిరంతరంగా ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జై భీం సేన రాష్ట్ర అధ్యక్షుడు యర్రమల్ల రాములు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అశోక రవి, ప్రధాన కార్యదర్శి కట్ల



మురళి, మండల మహానాడు అధ్యక్షుడు తుమ్మకొమ్మ విజయ్, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు జంగం కరుణాకర్, కంచి విజయ్, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు చెవుల నాగరాజు, మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు కంచి సరిత, నాయకులు రామినేని కృష్ణయ్య, టిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుట్టల శ్రావణ్‌కుమార్, హిమకర్, నగేష్, గంగారపు సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జల్మాలకుంట తండ బిఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్, జూలై 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని జల్మాలకుంట త ండా గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ బూత్ కమిటీలను గ్రామశాఖ అధ్యక్షుడు దారావత్ భిక్షం అధ్యక్షతన ఎన్నికల పరిశీలకులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్, మండల నాయకులు ధీరావత్ నాగేందర్‌నాయక్ మాట్లాడుతూ 120 ఓటర్లకు ఒకరిని ఇంచార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ బూత్ కమిటీల ద్వారా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులుగా నునావత్ రాంబాబు, లావూరి రాంబాబు, నునావత్ వెంకన్న, దారావత్ అఖిల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ రేచల్ నాగేందర్, ఉపసర్పంచ్ నూనావత్



రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ దరావత్ దేవులా నాయక్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు నూనావత్ బోడు నాయక్, ధరావత్ గిరిబాబు, ధరావత్ లక్ష్మణ్, నూనావత్ లాలు, లావూరి హాము, గ్రామ పెద్దలు నూనావత్ భిక్షం, రావూరి రాంబాబు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మోతె, జూలై 30, ప్రభాతవార్త:

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరక్కాయలగూడెం గ్రామ సర్పంచ్ నూకల యుగందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో వివిధ వార్డులో పర్యటించి డ్రైడేను నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడేవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలతో ఉన్న వారికి క్రమం తప్పకుండా ఇచ్చిన మందులు వేసుకోవాలని సూచనలు చేసి, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని వీధులలో నిలిచి ఉన్న నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వలన దోమల వృద్ధి చెంది జ్వరాలు వస్తాయన్నారు. వంట పాత్రలు ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, సీసాలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలలో ఉంచుకోకూడదని, గ్రామ పంచాయితీ చెత్త వాహనం వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం పద్మ, హెల్త్ అసిస్టెంట్ సైదులు, ఆశ వర్కర్ అంజమ్మ, వార్డు మెంబర్ బయన్న తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మోతె, జూలై 30, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. తన మొండి వైఖరి విడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరపాలని, పంచాయితీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం అని గ్రామపంచాయితీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దనియాకుల శ్రీనివాస్ సీఐటీయు జిల్లా అధ్యక్షులు రాంబాబు అన్నారు. వారు మాట్లాడుతూ గత 25 రోజులుగా సమ్మెతో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత అస్తవ్యస్తంగా తయారైందని, సఫాయి కార్మికులే నిజమైన దేవుళ్ల అని దండం పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, జీవో నెంబర్ 60 రూ.15,600 సిపాయిలకు, కారోబార్, బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు, ఎలక్రిషన్‌లకు 19500 రూపాయలు వేతనం ఇవ్వాలనే వారి న్యాయమైన డిమాండ్‌ను వెంటనే ప్రబుత్వ పరిష్కరించాలని, పని భద్రతను హరించే మల్టీపర్పస్ విధానాన్ని జీవో నెంబర్ 51ను సవరించాలని, కార్మికులందరికీ ప్రమాద భీమా 10 లక్షలు సాధారణ భీమా ఐదు లక్షలు పోస్ట్ ఆఫీస్‌లో కట్టాలని, పీఎఫ్, ఈఎస్ఐ , చట్టాలను వర్తింపజేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా కష్ట సమయంలో ఈ కార్మికులు ముందు వరుసలో ఉండి పనిచేసిన విషయం ఎవరూ మర్చిపోలేనిది. ప్రజా ఉద్యమాల పట్ల ప్రభుత్వ తేలిక భావాన్ని విడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరిపి, వారి డిమాండ్స్ ఆమోదించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, ఉపాధ్యక్షులు పరుశరాములు, తిరపయ్య, అకుల్ లక్ష్మీనారాయణ, నాగరాజు, గ్రామపంచాయితీ కార్మికులుపాల్గొన్నారు.

## ఆలేరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుర్రాల రమేష్, అంకిరెడ్డి కృష్ణ

ఆలేరు, జూలై 30, ప్రభాతవార్త:

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపెషన్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపెషనల్స్ అసోసియేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర మెప ఆలేరు మండలం అధ్యక్షులుగా గుర్రాల రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా అంకిరెడ్డి కృష్ణ ముదిరాజ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక టీఎన్‌జో భవన్‌లో జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నియామకాన్ని మెపా జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్‌ముదిరాజ్‌లు అధ్యక్షతన ఎన్నికయ్యారు అని చెప్పారు. అనంతరం నియామకపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లలో హైస్కూల్ స్థాయిలో 90 శాతం మంది చదువు మానేస్తున్నారని, ఉన్నత విద్యలో రాణించేందుకు ఈ తరం పిల్లలను ఇప్పటికే ఉన్నత విద్యలో ఉద్యోగాల్లో ఉన్న వారి ప్రోత్సహించాలని కోరారు.

ధర్మపురి వార్త

## విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

పెన్‌పహాడ్, జూలై 30 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గుండపునేని మీనయ్య(మీనారావు) అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతి పట్ల తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంతాపం తెలిపి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో రంగినేని లక్ష్మీకాంతరావు, శ్యాంసుందర్‌రెడ్డి, సోమయ్య, రామ్‌రెడ్డి, యోగానందచారి, సత్యనారాయణ, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్, జూలై 30 ప్రభాతవార్త

తమ సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆ సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమను వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 19500 అందించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈఎఫ్, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు మట్టమ్మ, ముత్తయ్య, సైదులు, నరేష్, దూదియా, శ్రీనివాస్, భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

## చీదెళ్ల బిఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్, జూలై 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 120 ఓటర్లకు ఒకరిని ఇంచార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ బూత్ కమిటీల ద్వారా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపిటిసి జూలకంటి వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, ఆవుల అంజయ్యయాదవ్, యలమంచయ్యగౌడ్, కీర్తి వెంకటరావు, కొండమీది వెంకన న్న, సొంటి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి: ఎస్ఐ వెంకటశ్రీను



ఆలేరు, జూలై 30, ప్రభాతవార్త:

సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను అన్నారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు నాయకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కొంతమంది ఉద్యోగాలు ఇప్పిస్తామని నీకు డ్రా వేస్తే వెళ్లిన వాళ్ల డబ్బులు వస్తాయని ప్రభావితులకు గురి చేస్తూ మీ అకౌంట్ నెంబర్ పొందుతారని, ఫోన్లు మెసేజ్‌లు వచ్చినయెడల స్థానిక పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు. పిల్లలు పెద్దలు చెరువుల దగ్గర చాపలు పట్టేటప్పుడు పలు జాగ్రత్తలు తీసువాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్, సైదులు, నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరుకొప్పుల క్రిష్ణయ్య, వల్లపు ఉప్పలయ్య, శ్రీదర్, గాజుల వెంకటేష్, పిల్లలమరి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు ఏది అడిగిన అండగా నిలబడతాను

**- మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీ డైనింగ్ హాల్‌ను మేయర్ సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాకు హ్యాట్రిక్ విజయాలను కట్టబెట్టడంలో పద్మశాలిల పాత్ర మారువలేనిదని, అందుకే నేను చేపట్టిన బ్రహ్మోత్సవాల్లో అమ్మవారికి సారే పెట్టే అవకాశాన్ని కల్పించాన్నారు. అంతే కాకుండా టిటిడి టెంపుల్ శంకుస్తాపన సమయంలోనూ పద్మశాలీలకు పెద్ద పీఠ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్వతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల్లో బీసీలు వెనక్కి నెట్టి వేయబడ్డారన్న మంత్రి గంగుల, గత పాలకులకు వెనుకబడిన వర్గాలకు విద్యానందించాలనే మనస్సు రాలేదన్నారు. కానీ స్వయం పాలనలో గొప్పగా చదివించేందుకు సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల హాయాంలో కరీంనగర్ ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. హస్టల్ నిర్మాణం కోసం కావాల్సిన రూ.40లక్షలు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటానని, నా గెలుపుకు దోహద పడ్డ పద్మశాలిలు ఏది అడిగినా లేదు, కాదు అనకుండా అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. మరోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు స్వర్గం మల్లేశం, దూడం లక్ష్మీరాజ్యం, మెతుకు సత్యం, వాసాల రమేష్, ఎలక్ట్రిసిటీ ఎస్సీ గంగాధర్, స్వర్గం నరసయ్య, వేముల చంద్రశేఖర్, గడ్డం శ్రీరాములు, కార్పొరేటర్లు జంగిలి సాగర్, లెక్కల స్వప్న, వేణుగోపాల్, భూమా గౌడ్, దిండిగాల మహేష్, తుల బాలయ్య, ఏవీ రమణ, వొడ్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 31 నుండి వచ్చే నెల 23 వరకు

**జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :** పశువైద్య పశుసంవర్థక శాఖ ఉన్నతాధికారులు సహాయ సంచాలకులు డా.నరేష్ జిల్లా పశువైద్యా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ కె.గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో వివిధ గ్రామాల్లో జులై 31 నుండి ఆగస్టు 23 వరకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్నటువంటి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ మేరకు జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ సబ్‌సెంటర్ పరిధిలోని గ్రామాలైన ధర్మారం 1న లక్ష్మీపూర్ 5న జాబితాపూర్,9న తిమ్మాపూర్,14న రఘురాములకోట ఆయా గ్రామాల్లోని సన్న చిన్నకారు పాడిరైతుల పాడి పశువులకు గేదెలకు ఆరు నెలల పైన పడిన దూడలకు లేగలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్నటువంటి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశువులకు గాలికుంటు వ్యాది వ్యాప్తి చెందకుండా టీకాలు ఇప్పించి కాపాడుకోవాలని స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందూకూరి పూర్ణచందర్ పాడి రైతులకు విజ్ఞప్తి చేశారు.

## అంధకారంలో సుందరగిరి, వెలగని వీధి దీపాలు

**- రోడ్డు సైడ్‌కే పరిమితం అయిన స్ట్రీట్ లైట్స్ - వీధుల్లో దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** నిన్నా మొన్నటి వరకు వర్షాలు, వరద దాటికి కొట్టుకుపోయిన రోడ్లు, మరో వైపు వెలగని వీధి దీపాలు, నడవాలంటే చీకట్లో నరకం చూస్తున్నామంటూ ఆదివారం రోజున ప్రభాతవార్తతో గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఒక్కో వీధిలో దాదపు కొన్ని రోజుల నుండి వీధి దీపాలు వెలగడం లేదని, పట్టించుకునే వారు లేకపోవడం ఇబ్బందికరంగా ఉందని, కొన్ని వీధులలో దట్టంగా పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నదని ఆవేదన చెందుతున్నారు. అసలు గ్రామంలో ఎన్ని వీధి దీపాలు ఉన్నాయి, అందులో ఎన్ని వెలుగుతున్నాయో, ఎన్ని వెలగడం లేదో చూసే వారు లేకపోవడం బాధాకరం అంటున్నారు. ఇక మట్టి రోడ్లతో బురద నిండి నడవటానికి కూడా కష్టాలు పడాల్సి వస్తుందని, గ్రామంలో చెత్త బండి నడవక పోవడం వలన చెత్త పేరుక పోతుందని, అసలు కొన్ని వార్డుల్లో నరకం చూస్తున్నామని మండల ఉన్నత అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని సుందరగిరి గ్రామస్థులు కోరుతున్నారు.

## నిరసనకు దిగిన అధికార పార్టీ కార్పొరేటర్

**- బ్రిడ్జీ నిర్మాణం పనులు ఆపడం పట్ల కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి, బిఆర్ఎస్ సీనియర్ నేత పాతపలి ఎల్లయ్య యాదవ్ నిరసన - ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు**

**- నిర్మాణం పూర్తి చేయకపోతే కార్పొరేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరిక**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ అధికార బిఆర్ఎస్‌పార్టీకి చెందిన కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ నిరసనకు దిగారు. 46వ డివిజన్ అడ్డగుంటపల్లి, రమేష్ నగర్‌కు లింకు రోడ్డు మధ్యలో బ్రిడ్జీ నిర్మాణ పనులను ఆపివేయడం పట్ల కార్పొరేషన్ అధికారుల తీరుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాకతీయ నగర్, అడ్డగుంటపల్లి, రమేష్ నగర్‌కు వెళ్లే రోడ్డు దాదాపు నిత్యం రద్దీగా ఉండే వేలాదిగా విద్యార్థులు, ఇతర ప్రజలు వెళ్తుంటారని తెలటిపారు. ఎంతో మందికి ఉపయోగపడే ఈ రోడ్డు నెల రోజుల్లో తయారు చేస్తానన్న అధికారులు ఇప్పటికీ ఆరు నెలలు గడిచినా పనులు యథాస్థానంలోనే ఉన్నాయని అన్నారు. ఇంత వరకు సగం పని కూడా పూర్తి కాలేదని, రాకపోకలకు ఇబ్బందితో జనాలు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా త్వరగా ఈ బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని, లేకపోతే డివిజన్ ప్రజలతో కలిసి కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన ఆర్డీవో

**- చెక్ డ్యాంలతో పూర్తిగా నష్టపోయమన్నా రైతులు**

**- ప్రభుత్వం ఇసుక మెట్టీలను తొలగించాలని వేడుకోలు**

**- వ్యవసాయశాఖ అంచనాలు వేయాలని ఆదేశం**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** వాగు ఉధృతితో పూర్తిగా నష్టపోయిన పంట పొలాలను వేములవాడ ఆర్డీవో పవన్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదివారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో పంట పొలాల్లో పెట్టిన ఇసుక మెట్టిలు, చెక్ డ్యాంలు, నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగు ఉధృతికి ఈ ప్రాంతమంతా తీరని నష్టం వాటిల్లిందన్నారు. రైతుల పొలాల్లో ఇసుక మెట్టిలు పెట్టడం జరిగిందని, వాటి నష్టపరిహారం పై వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టాలను అంచనాలను వేసి, త్వరగతిన నివేధికలను సమర్పించాలని ఆదేశాలను జారీ చేశారు. మూలవాగు పై చెక్ డ్యాంను నిర్మించడంతోనే ఆపార నష్టం వాటిల్లిందని, మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు ఆర్డీవోకు విన్నవించుకున్నారు. యధావిధిగా పంట పొలాలు సాగు చేసుకునేలా సహాయక చర్యలు చేపడతామని ఆర్డీవో రైతులకు హామీ ఇచ్చారు. ఆయన వెంటన వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు, స్థానికులు, రైతులు ఉన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి కోడెమొక్కులు తలనీలాలు సమర్పించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పాత్రికేయుల పక్షపాతి.. విప్ కౌశిక్

**- 180 మంది విలేకరులకు నివేశస్థలాల మంజూరు.. ప్రొసిడింగ్ విడుదల**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజక వర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో గత పాతిక సంవత్సరాలుగా ప్రింట్‌మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో పనిచేస్తున్న అర్హులైన విలేకరులందరికి సుమారు 180మంది విలేకరులకు వారి వారి మండలాలలో ప్రభుత్వ భూములను నిబంధనలకు లోబడి మనిషికి రెండు గుంటల చొప్పున ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో అనుమతి పొంది, విప్ కౌశిక్‌రెడ్డి శనివారం రాత్రి పొద్దుపోయాక రాష్ట్ర సివిల్‌సప్లై శాఖ మంత్రి గంగుల కమాలాకర్, జిల్లా కలెక్టర్ బి గోపిలు అమోదించిన ప్రొసిడింగ్‌లతో విలేకరులకు కౌశిక్‌రెడ్డి కంకణం కట్టుకుని స్థలాలు ఇప్పించారు. గడిచిన మూడు మాసాల కాలంలో జమ్మికుంట, హుజురాబాద్, కమాలపూర్ మండల కేంద్రాలలో అర్హులైన విలేకరులందరికి ప్రభుత్వ నివేశ స్థలాలు ఇవ్వాలంటూ రిలే నిరహార దీక్షలు కొనసాగించారు. ఆ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి విలేకరులకు ఇచ్చిన మాటకు కట్టుబడి కరీంనగర్ జిల్లాలోని 13శాసనసభ స్థానాలలో గత ప్రభుత్వాలలో మంత్రులుగా పనిచేసినవారు, శాసనసభ్యులుగా పనిచేసినవారు సైతం ఈ రోజు వరకు వారి వారి నియోజకవర్గాలలో అర్హులైన విలేకరులందరికి నివేశ స్థలాలు ఇప్పించలేకపోయారు. హుజురాబాద్ నియోజకవర్గంలో విప్ కౌశిక్‌రెడ్డి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దృష్టికి హుజురాబాద్ నియోజకవర్గం సమస్యలను తీసుకువెళ్లి, అందరికి సమన్యాయం చేసిన ఘనత కౌశిక్‌రెడ్డికి దక్కిందని చెప్పాలి.

**జర్నలిస్టు సంఘాల హర్షం...** నియోజకవర్గంలోని ఐదు మండలాలల పరిధిలో అర్హులైన విలేకరులందరికి నివేశ స్థలాలు ప్రభుత్వ పరంగా సమకూర్చిన కౌశిక్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టు సంఘాల నాయకులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వారం రోజుల్లో విలేకరులకు పట్టా కాగితాలు అందజేసి, ఆయా మండలాల పరిధిలో ప్రభుత్వ భూమిని కేటాయింపు చేయుటకు హుజురాబాద్ ఆర్డీవోతో పాటు ఐదు మండలాల తహసిల్దార్‌లను ఈ మేరకు ప్రభుత్వం ఆధేశించింది.

## బట్ట సంచులను పంపిణీ చేయించిన బొద్దుల లక్ష్మణ్



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలం పేగడపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ఆదివారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో బట్ట సంచులను ఇంటి ఇంటికి కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను గురించి ప్రజల లో అవగాహన కల్పించారు. కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లా నాయకులు బొద్దుల సాయినాథ్, గాజంగి శ్యామల, సందీప్ పాల్గొన్నారు.